నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1
గురువారం 21 సెప్టెంబర్ 2023 www.navatelangana.com

## టీఆర్టీ అప్లికేషన్ ఫీజును తగ్గించాలి : ఏఐఎస్ఎఫ్



మహబూబ్ నగర్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తొమ్మిది సంవత్సరాల తర్వాత వేసిన నోటిఫికేషన్ అప్లికేషన్ ఫీజు తక్షణమే తగ్గించాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి రాజు డిమాండ్ చేశారు. బుధవారం డీఈ ఓ కు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న 13,500 భర్తీ చేసే విధంగా నోటిఫికేషన్ జారీ చేయాలని డిమాండ్ చేశారు. టీఆర్టి నోటిఫికేషన్ అప్లికేషన్ ఫీజు వెయ్యికి పెంచడం వల్ల నిరుద్యోగులు ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో అప్లికేషన్ ఫీజు 300 ఉండేదని, ఇప్పుడు ఏకంగా 700 పెంచి రూ.1000లు చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ,లక్ష్మణ్,శేఖర్ భీమేశ్వరి లావణ్య అనిత స్వప్న నవనీత ,భీమ్ రెడ్డి ,అనిల్ ,రాజేష్, అశోక్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## స్మశానవాటికకు రోడ్డు వేయాలని వినతి



హన్వాడ : మండలంలోని టంకర గ్రామంలో దళితుల స్మశాన వాటికకు రోడ్డు వేయాలని మండల పరిషత్ అధ్యక్షుడికి ఎంపీడీవో, తహసీల్దార్‌కు మండల జనరల్ బాడీ మీటింగ్ సందర్భంగా గ్రామస్తులు వినతిపత్రం అందించారు. టంకర గ్రామ శివారులో సర్వేనెంబర్ 364 లో దళితుల స్మశాన వాటికకు రోడ్డు వసతి లేక ఎవరైనా చనిపోతే శవాన్ని మూసుకుని అంత్యక్రియలు చేయడానికి ఇబ్బందికరంగా ఉందని పేర్కొన్నారు. ఇతరుల పొలాల్లో నుంచి బీడు భూముల నుంచి శవాన్ని తీసుకుపోతే బురద ఉండడం వల్ల జారుతూ కింద పడే ప్రమాదం ఉందన్నారు. ప్రభుత్వం నుంచి టంకర గ్రామ పశువైద్యశాల నుంచి స్మశాన వాటిక ఇనాం భూమి వరకు సీసీ రోడ్డు లేదా మట్టి రోడ్డు దాదాపు 600 మీటర్ల పొడవు వేస్తే ఇబ్బంది ఉండదని పేర్కొన్నారు. అధికారులు స్పందించి రోడ్డు వేయించి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు రాములు, బుచ్చన్న నర్సింలు, చెన్నయ్య పాల్గొన్నారు.

## చిన్నరేవల్లే దశ మారింది : ఎమ్మెల్యే

- జీపీ భవనం తో పాటు

రూ. 80లక్షల అభివృద్ధి పనులు ప్రారంభం



బాలానగర్ : చిన్న రేవెల్లి గ్రామంలో పలు అభివృద్ధి పనులను జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సోమవారం ప్రారంభించారు. సర్పంచ్ లక్ష్మీ చంద్ర మౌళి అధ్యక్షతన రచ్చబండ కార్యక్రమం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే ప్రసంగించారు. అభివృద్ధిలో దేశంలోనే నెంబర్ వన్ గా తెలంగాణ సీఎం కే చంద్రశేఖర రావు ప్రవేశపెడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు. బుధవారం బాలానగర్ మండలంలోని చిన్నరేవల్లే, పోచమ్మగడ్డ తండా, పెద్దచెల్క తండాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. పెద్దచెల్క తండాలో సీసీ రోడ్డు, చిన్నరేవల్లిలో 20.00 లక్షలతో నిర్మించిన ప్రభుత్వఆరోగ్య ఉపకేంద్రం భవనం,10.00 లక్షలతో బీసీ కాలనీలో సీసీ రోడ్డు, రూ.25 లక్షలతో నిర్మించిన గ్రామపంచాయతీ భవనం, రూ.2.48 లక్షలతో రచ్చబండ గ్రామసభ వేదిక, రూ.33 లక్షలతో మండల పరిషత్ ఉన్నత పాఠశాల అదనపు గదులు భవనంతో పాటు తెలంగాణ క్రీడా ప్రాంగణాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా చిన్నరేవల్లి గ్రామంలో అభివృద్ధి పనులు చేసుకున్నామన్నారు. 2014 ముందు గ్రామానికి వచ్చినప్పుడు అభివృద్ధికి నోచుకోలేదన్నారు. సాగు, తాగు నీటికి ప్రజలు గోస పడకూడదని ఇంటింటికీ సురక్షితమైన నీరందిస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ రెండు వందల పెన్షన్ ఇస్తే తెలంగాణ ప్రభుత్వం రెండువేల పెన్షన్ ఇస్తూ ఆసరాగా నిలుస్తుందన్నారు.. కాంగ్రెస్ ఆచరణకు నోచుకోలేని హామీలు ఇస్తూ ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని ప్రజలు తస్మాత్ జాగ్రత్తగా ఉండాలన్నారు. ఒకప్పుడు ప్రయాణికులు బాలానగర్ నుంచి చిన్నరేవల్లేకు రూ. 56.00 కోట్ల నిధులతో డబుల్ రోడ్డు మంజూరు చేసుకున్నామని, త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని స్పష్టం చేశారు. అనంతరం లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు అభివృద్ధి పనులను చూసి దాదాపు వివిధ గ్రామాలకు చెందిన 150 మంది బీఆర్ఎస్‌లో చేరినట్లు చంద్రమౌళి రామస్వామి ప్రకటించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీటీసీ సుగుణమ్మ, జెడ్పీటీసీ జరుపుల కళ్యాణి , డీసీఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి , జీసీసీ చైర్మన్ వాళ్లే నాయక్ , గిరిజన నాయకులు లక్ష్మణ్ నాయక్, మండల అధ్యక్షులు పీ. శ్రీనివాసరావు, వెంకట చారి, గ్రామ మాజీ సర్పంచ్ వెంకట్రావు గౌడ్ , శ్రీనివాస్ గౌడ్ , జగన్ నాయక్ , వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు ,కార్యకర్తలు , అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సర్వశిక్షా ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి




నవ తెలంగాణ - మహబూబ్ నగర్

సర్వ శిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరించి, ఉద్యోగులకు వర్తించే అన్ని రకాల సదుపాయాలను వారికి వర్తింప చేయాలని టీ. ఎస్. యూ టీ. ఎఫ్ డిమాండ్ చేసింది. సర్వ శిక్షా ఉద్యోగులు గత 14 రోజులుగా చేస్తున్న నిరసన కార్యక్ర మానికి బుధవారం తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మద్దతు తెలిపారు.. దీక్షా శిబిరానికి మద్దతుగా పాల్గొన్న టీ. ఎస్.యూ.టీ. ఎఫ్. జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్. వెంకటేష్, కె. రవికుమార్ రాష్ట్ర మాజీ కోశాధికారి ఎన్. కిష్టయ్యలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంట్రాక్టు వ్యవస్థ అన్నదే లేకుండా అందరినీ క్రమబద్ధీకరణ చేస్తామనే ముఖ్యమంత్రి హామీని నిలబెట్టుకోవాలని విద్యాశాఖలో చాలా కీలకంగా పని చేస్తున్న సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని, అదేవిధంగా ఉద్యోగు లకు వర్తించే అన్ని రకాల సదుపాయలు వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీ. ఎస్.యూ. టీ. ఎఫ్ జిల్లా కార్యదర్శి హే మంత్ కుమార్, అర్బన్‌మండలం అధ్యక్షులు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## దళితుల భూములపై ప్రభుత్వం స్పందించాలి

- కేవీపీఎస్, ఏఐఏడబ్ల్యూయూ నాయకులు



రాజాపూర్ : మండలంలోని ఖానాపూర్ గ్రామానికి చెందిన సర్వే నెంబర్ 140 బ్యాగరి చంద్రయ్య కుటుంబానికి చెందిన భూదాన భూమిని రెవెన్యూ యంత్రాంగం జోక్యం చేసుకొని సర్వే చేయించి వారికి న్యాయం చేయాలని కేవీపీఎస్ (కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం) ఏఐఏడబ్ల్యూయూ (తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం) నాయకులు డిమాండ్ చేశారు. గ్రామంలో పెద్దమనుషుల సమక్షంలో మాట్లాడగా వారి తరపున న్యాయం జరగలేదని, ఆ దళిత కుటుంబాన్ని కేవీపీఎస్, ఏఐఏడబ్ల్యూయూ , ప్రజా సంఘాలు ఆ గ్రామానికి వెళ్లి ఆ యొక్క కుటుంబాన్ని పరా మర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెవెన్యూ యంత్రాంగం ఆ దళిత కుటుంబానికి అట్టి భూమిని సర్వే చేసి తగు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేనిచో దళిత కుల ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పీ.జగన్ , కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం మండల కార్యదర్శి కే శంకర్, పట్టణ కార్యదర్శి నాగరాజు , వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## కనీస వేతనం రూ. 26వేలు చెల్లించాలి

జడ్చర్ల : ఆశావర్కర్లకు కనీస వేతనం రూ. 26వేలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి టీ .సత్యయ్య కోరారు. ఆశా వర్కర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం జడ్చర్ల తహసీల్దార్ బీ శ్రీనివాస్‌కి సమ్మె నోటీస్ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మాట్లాడుతూ ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, ఫిక్స్ వేతనం రూ.18000 ల రూపాయలు నిర్ణయించాలని ఈ నెల సెప్టెంబర్ 25 నుంచి నిరవధిక సమ్మెలోకి వెళ్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీదేవి, సాజిదా ,సునీత ,శివ లీల, కృష్ణవేణి, నసీం, జయలక్ష్మి ,షబానా ,వసంత, శ్యామల ,సుధారాణి, నరసమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం

రాజాపూర్ : మండలంలోని ముదిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఉందికోటి బాలమ్మ(63) అనారోగ్యంతో మృతి చెందారు. వారి మృతికి సంతాపం ప్రకటించి, అంత్యక్రియలకు ఆర్థిక సాయంగా చించోడ్ అభిమన్యు రెడ్డి రూ. 5000/ లు ఆర్థిక సహాయంగా యువసేన సభ్యుల ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెంటయ్య, ఎంపీటీసీ శేఖర్ గౌడ్, ఉప సర్పంచ్ వెంకటయ్య గౌడ్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ నర్సింహులు, వార్డ్ మెంబర్ రాములు, బాల చెన్నయ్య, ఆశన్న గౌడ్, గ్రామస్తులు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హామీల వర్షం..!

- జోరుగా అధికార, ప్రతిపక్ష పార్టీల ప్రచారం
- అక్టోబర్లో ఎన్నికల నోటిఫికేషన్ వెలువడ నుండడంతో ప్రచారంలో వేగం
- ఆరు పథకాల పేరుతో కాంగ్రెస్ ముందుకు
- పాత హామీలను వల్లే వేస్తున్న అధికార పార్టీ
- టికెట్ల ఖరారులో ముందున్న బీఆర్ఎస్
- టికెట్ల వేటలో కాంగ్రెస్
- కాంగ్రెస్‌దే విజయమంటున్న నాయకులు



నవ తెలంగాణ - మహబూబ్నగర్ ప్రాంతీయ ప్రతినిధి

2003లో జరిగే శాసనసభ ఎన్నికలకు ఒకవైపు సమాయత్తమవుతుంటే కేంద్ర ప్రభుత్వం మహిళా బిల్లు పేరుతో తాత్సారం చేసే ప్రయత్నం చేస్తుంది. ఇక్కడ నాయకులు మాత్రం ఎన్నికల వాతావరణాన్ని సృష్టిస్తున్నారు. కాంగ్రెస్ , బీ ఆర్ ఎస్ బీ.ఎస్.పీ, బీజేపీలు ఎన్నికల మేనిఫెస్టోతో ప్రజల ముందుకొస్తున్నారు. ప్రధానంగా కాంగ్రెస్ పార్టీ ఆరు ఉచితలను ప్రకటించి ప్రజలను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తుంది. గతంలో ఎన్నడూ లేని విధంగా కాంగ్రెస్ హామీల వర్షాన్ని కురిపిస్తున్నది. వచ్చే ఎన్నికల్లో తమదే గెలుపు ఖాయం అంటూ ఎవరికీ వారే ధీమా వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు మాత్రం ఎవరికి అనుకూలం చెప్పకుండా గుంబనంగా ఉంటున్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో రాజకీయ వాతావరణం వేడెక్కుతోంది. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఇచ్చిన నివేదిక ప్రకారం వచ్చే నెల మొదటి వారంలోని ఎన్నికల నోటిఫికేషన్ పడే అవకాశం ఉన్నాయి. దీంతో రాజకీయ పార్టీలు ప్రచారాన్ని ఉధృతం చేశాయి. ఐదు జిల్లాలలో ప్రస్తుతం బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఉన్నారు. ఇద్దరు ఎంపీలు నలుగురు ఎమ్మెల్సీలు బీఆర్ఎస్‌కు చెందినవారు కావడం గమనార్హం.జెడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీ టీసీలు , సర్పంచులు మెజార్టీ స్థానాలు అధికార పార్టీకి చెందిన వారే ఉన్నారు. తెలంగాణ ఇచ్చిన పార్టీగా కాంగ్రెస్‌కు అవకాశం కల్పించాలని కాంగ్రెస్ నాయకులు కోరుతున్నారు. అధికార పార్టీ హ్యాట్రిక్ సాధించాలన్న తహతహతో ఉంది. పాల మూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా సాగునీరందిస్తున్న మని చెప్ప దానికి సీఎం కేసీఆర్ ప్రాజెక్టు లోని ఒక మోటార్ ద్వారా నీటిని వదిలారు. ఈ ప్రాజెక్టు ద్వారా నల్లగొండ , వికారాబాద్ , రంగారెడ్డి, హైదరాబాద్ , మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లాలకు సాగు నీరందిస్తామని చెప్తున్నారు. అయితే వాస్తవ పరిస్థితులు వేరుగా ఉన్నాయి. అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టుకు ప్రారంభోత్సవాలు చేయడం ఏమిటని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి. ముఖ్యంగా రిజర్వాయర్లు తప్పా క్లస్టర్లు మెయిన్ కెనాల్ పూర్తికావాల్సి ఉంది. ఆరవ రిజర్వాయర్ లక్ష్మీదేవి పల్లి ఊసే లేదు. అధికార పార్టీకి చెందిన నాయకులు ఎంత గొప్పగా ప్రచారం చేసిన ప్రతిపక్ష కాంగ్రెస్, బీఎస్పీ, బీజేపీలు తిప్పికొడుతున్నాయి. అయినా అధికార పార్టీ దూకుడు తగ్గలేదు. ముఖ్యంగా రైతుబంధు, రుణమాఫీ , ఉచిత విద్యుత్ వంటివి చారిత్రాత్మకంగా అమలు చేశామని పేర్కొంటున్నారు. ఆత్మీయ సమ్మేళనాలు, శంకుస్థాపనలు , ప్రారంభోత్సవాలు చేసి ప్రజలకు చేరువయ్యే ప్రయత్నం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ మాత్రం జాతీయ పార్టీగా ప్రచారం చేసుకుంటూ గతంలో అమలు చేసిన పథకాలను ఏ కరువు పెడుతున్నారు. ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు , సీలింగ్ యాక్ట్ ద్వారా భూ పంపిణీ , భారీ ప్రాజెక్టుల నిర్మాణం , బ్యాంకుల జాతీయ కారణ సైతం కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమైందని చెబుతున్నారు. 1400 మంది ప్రాణ త్యాగాలకు సోనియాగాంధీ చలించి తెలంగాణ ఇచ్చిందని చెబుతున్నారు. వీటితోపాటు తాము అధికారంలోకి వస్తే ఆరు ఉచిత పథకాలు అమలు చేస్తామని హామీల వర్షం కురిపిస్తున్నారు. రెండు లక్షల రుణమాఫీ , మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం, 500 కే గ్యాస్ సిలిండర్, రైతుబంధు మాదిరిగా ఏడాది రూ.15000 రైతులకు ఆర్థిక సహకారం వంటివి అమలు చేస్తామని చెప్తున్నారు. రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ విజయ భేరిలో వీటిని అమలు చేస్తామని బ్యానర్లతో ప్రదర్శించారు. అధికార పార్టీతో పోలిస్తే కాంగ్రెస్ పార్టీ ఇచ్చే హామీలే ఉపయోగకరంగా ఉంటాయనే చర్చ జిల్లాలో జరుగుతోంది.ఇక సామాజిక న్యాయం పేరుతో బీఎస్పీ గ్రామాలను చుట్టుముడుతుంది. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పగ్గాలు చేపట్టిన తర్వాత యువతలో మార్పు కనిపిస్తోంది. కల్వకుర్తిలో కొమ్ము శ్రీనివాస్ యాదవ్ వనపర్తి లో చిన్న రాములు లాంటి బీసీ యువకులు సైతం బీఎస్పీలో చేరారు. గతం మాదిరిగా కాకుండా ఈ సారి ఎస్సీ , ఎస్టీ, బీసీల ఓట్లు బీఎస్పీవైపు మళ్లే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో సీపీఐ, సీపీఎం, న్యూడెమోక్రసీ వంటి వామపక్ష పార్టీ లు ఉన్నాయి. ఈ పార్టీల బలం తక్కువగా ఉన్నప్పటికీ గెలుపో టములు నిర్ణ యించే పరిస్థితులు ఉంటాయి. వెయ్యి ఓట్లతో ఓడిపోయిన సంద ర్భాలు మనకు కనిపిస్తాయి. కమ్యూనిస్టు పార్టీలు దాని ప్రజాసంఘాలు మద్దతు కూడగడితే ఇతర పార్టీలకు విజయం సునయాసంగా మారుతుందనేది రాజకీయ విశ్లేషకుల మనోగతం.

### కాంగ్రెస్ గెలుపు ఖాయం..



రెండు పర్యాయాలు బీఆర్ఎస్‌ను గెలిపించారు. వాళ్ల చేసిన అభివృద్ధి ఏమిటో మీరు చూశారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా మొదలుపెట్టిన పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం నేటికీ 40 శాతం కూడా పూర్తికాలేదు. దీనికి రాష్ట్ర ముఖ్యమంత్రి హోదాలో వచ్చి ప్రారంభం చేస్తారు. యువత ఉద్యోగాలు లేక నిర్వీర్యం అవుతున్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ఇచ్చిన ఉద్యోగాలు ఎన్నో ప్రభుత్వం శ్వేత పత్రం ప్రకటించాలి. ఈసారి ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీ కాంగ్రెస్‌కు ప్రజలు పట్టం కట్టడం ఖాయం.

- సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు

# అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

- అంగన్వాడీ వర్కర్స్ అండ్ వెల్ పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సరోజ, పుష్పలత



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని అంగన్వాడీ వర్కర్స్ అండ్ వెల్ పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సరోజ, పుష్పలత డిమాండ్ చేశారు. బుధవారం తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్, సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా 10 వ రోజు సమ్మెలో భాగంగా పెద్ద ఎత్తున అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు కలెక్టరేట్‌ను ముట్టడించారు. 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అధికారులు రాకపోవడంతో ఆగ్రహించిన అంగన్వాడీ కార్యకర్తలు గేట్లను తోసుకొని కలెక్టర్ చాంబర్లోకి వెళ్లి నిరసనగా కూర్చుని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ గత పది రోజులుగా అంగన్‌వాడీలను పర్మినెంట్ చేయాలని, జీతాలు పెంచాలని, టీచర్ కు రూ.10 లక్షలు గ్రాట్యువిటీ, హెల్పర్‌కు రూ.5 లక్షల గ్రాట్యువిటీ ఇవ్వాలని, చివరి నెల జీతంలో సగం పెన్షన్ చెల్లించాలని, పీఎఫ్, ఈఎస్ఐ అమలుపర్చాలని, ప్రభుత్వ అధికారుల, రాజకీయ నాయకుల వేధింపులు అరికట్టాలని డిమాండ్ చేస్తూ సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆరోపించారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, కక్ష సాధింపులకు పాల్పడుతుందని, విధి లేని పరిస్థితిలోనే అంగన్వాడీ టీచర్లు హెల్పర్లు కలెక్టరే ట్‌ను ముట్టడించారని తెలిపారు. సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి మాట్లాడుతూ సమ్మె చేస్తున్న అంగన్వాడీ టీచర్ల పైన సూపర్వైజర్లు సీడీపీవోలు వేధింపులకు పాల్పడుతూ సెంటర్లు తెరవాలని, సెంటర్లు నడపాలని ఫోన్లు చేసి తీవ్ర భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు. సమ్మె చేస్తున్న వారు ఎక్కడైనా విధులను నిర్వహిస్తారా అని ప్రశ్నించారు. స్వచ్ఛందంగా విధులు వదిలేసి సమ్మెలో ఉంటారని. సూపర్వైజర్లు, సీడీపీ ఓలు విజ్ఞతలను మరచి వేధింపులకు పాల్పడడం మానుకోవాలని, స్థానిక సమస్యలపై జాయింట్ మీటింగ్లు ఏర్పాటు చేయాలని, గతంలో ఉన్న కలె క్టర్ ఆదేశించినప్పటికీ జాయింట్ మీటింగ్లు ఏర్పాటు చేయలేదని విమర్శించారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దిప్లా నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణమే దిగివచ్చి డిమాండ్లను పరిష్కరించాలని, ఐసీడీఎస్ అధికారుల వేధింపులు ఆపకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని, ప్రభుత్వానికి అనుబంధ సంఘం టీఎన్జీవో, బీఆర్ టీ యూ లాంటి సంఘాలు ప్రభుత్వానికి అమ్ముడుపోయి తొత్తు సంఘాలుగా వ్యవహ రిస్తున్నాయని టీఎన్జీవో సంఘం నాయకురాలు సౌదామిని సమ్మె విచ్ఛిన్ననికి పాల్పడుతూ, సమ్మె చేయవద్దని అంగన్వాడీ టీచర్ల పైన, నా చేతిలో ప్రభుత్వం ఉంది నేను చెబితే అధికారులు వింటారని వేధింపులకు పాల్పడడం మానుకోక పోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. అనంతరం కలెక్టర్ ఎ.శంకర్, ఐసీడీఎస్ అధికారులు యాదయ్య, వెంకటేశులు మెమొరండాన్ని స్వీకరించి కలెక్టర్‌కు, ప్రభుత్వానికి అందజేస్తామని తెలిపారు. రాజ్యలక్ష్మి, కమల ,కవిత ,సత్యమ్మ ,విజయలక్ష్మి, కళావతి, వరలక్ష్మి, గౌస్యబేగం, లక్ష్మి, నీలావతి, పద్మ సుగుణ ,సువర్ణ, నాగమణి, నరసమ్మ మహమూదా బేగం, రజియా బేగం, సుజాత, సీఐటీయూ నాయకులు రాజ్కుమార్, మద్దతుగా భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు వరదగాలన్న, డీవైఎఫ్ఐ జిల్లా కన్వీనర్ భాను ప్రసాద్ పాల్గొన్నారు.

## అర్హులకు అందేలా చర్యలు తీసుకోవాలి

- బీఎస్పీ అసెంబ్లీ ఇన్‌చార్జ్ కొత్తపల్లి కుమార్



నవ తెలంగాణ - మహబూబ్నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన పేదలకు అందేలా చర్యలు తీసుకోవాలని బీ.ఎస్.పీ నాగర్కర్నూల్ నియోజకవర్గ ఇన్చార్జి కొత్తపల్లి కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) ఆధ్వర్యంలో తెల్కపల్లి మండలం, దాసుపల్లి గ్రామాన్ని సందర్శించారు. దాసుపల్లి గ్రామంలో మహిళలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ అసెంబ్లీ ఇంచార్జ్ కొత్తపల్లి కుమార్ దృష్టికి ప్రభుత్వ పథకాలు అర్హులైన పేదలకు అందడం లేదని, కేవలం బీఆర్ఎస్ కార్యకర్తలకు మాత్రమే ఇస్తున్నారని, గ్రామంలో అర్హులైన పేదలకు ఇవ్వడం లేదని తెలిపారు. ఈ సందర్భంగా కొత్తపల్లి కుమార్ మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ పేదల పార్టీ కాదని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీ 10ఎండ్ల నుంచి అధికారంలో ఉన్న, పేదలకు చేసింది శూన్యం అని విమర్శించారు. పేదలకు ఇస్తానన్న డబుల్ బెడ్ రూం ఇండ్లు పత్తా లేవని, 3ఎకరాల భూమి జాడ లేదని, లక్ష ఉద్యోగాలు కనుమరుగయ్యాయని ఎద్దేవా చేశారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన పేదలకు ఇవ్వకుండా, కేవలం పార్టీ కార్యకర్తలకు ఇస్తూ ప్రభుత్వ పథకాల ఉద్దేశాన్ని నిరుగారుస్తున్నారని ఆరోపించారు. అట్లాగే కొన్ని పథకాలు ఉదాహరణకు బీసి బంధు, మైనారిటీ బంధు, దళిత బంధు కేవలం ఇద్దరూ, ముగ్గురికి మాత్రమే ఇస్తూ కార్పొరేట్ కాలేజ్ ల్లాగా ప్రభుత్వం వ్యవహరిస్తుందని దుయ్యబట్టారు. ప్రభుత్వ పథకాలను అర్హులైన పేదలందరికి పార్టీలకు అతీతంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిచో పేదల పక్షాన బీఎస్పీ పార్టీ పోరాడుతుందన్నారు. అనంతరం గ్రామంలోని మహిళలతో కలిసి పంచాయతీ కార్యదర్శికి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జ్ అంతటి నాగన్న, జిల్లా అధ్యక్షులు పృథ్వీరాజ్, అసెంబ్లీ ఇన్‌చార్జ్ మోహన్ రెడ్డి, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి కళ్యాణ్, మండల అధ్యక్షులు ఆర్. శివ శంకర్, మండల ప్రధాన కార్యదర్శి బాల నాగులు, నాయకులు రాజేష్, మధులతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎన్నికల సంఘం పర్యవేక్షణలో పనిచేయాలి : ఎస్పీ




మహబూబ్ నగర్ : రాబోయే శాసనసభ ఎన్నికలలో పోలీసులందరూ ఎన్నికల సంఘం నియంత్రణ, పరవేక్షణ, క్రమశిక్షణకు లోబడి పని చేయాలని ఎస్పీ కే నరసింహ అన్నారు. బుధవారం రాష్ట్ర శాసనసభ ఎన్నికల సందర్భంగా పోలీసు అధికారులు ముందస్తు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించవలసిన నియమాలు, చేపట్టవలసిన చర్యలపై జిల్లా పోలీసు పోలీస్ హెడ్ క్వార్టర్స్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రాబోయే శాసనసభ ఎలక్షన్స్ సందర్భంగా పోలీసులు అందరూ ఎన్నికల సంఘం నియంత్రణ, పర్యవేక్షణ, క్రమశిక్షణకు లోబడి పని చేయాలని సూచించారు. ఎన్నికల కమిషనర్ అధికారి ఆదేశాల మేరకు.. పోలీసు అధికారులు తమ విధులు నిర్వర్తించాలని అన్నారు. జిల్లాలో మూడు నియోజకవర్గాలైన, మహబూబ్‌నగర్, జడ్చర్ల, దేవరకద్ర నియోజకవర్గాలకు డీఎస్పీలు ఇన్చార్జిలుగా ఉండి బందోబస్తు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో పోలీసు అధికారులు ఎన్నికలకు ముందు, ఎన్నికల రోజు, ఎన్నికల తర్వాత, తీసుకోవలసిన చర్యలపై క్షుణ్ణంగా అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికల సందర్భంగా పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. సంబంధిత పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలింగ్ కేంద్రాల పై పూర్తిగా అవగాహన కలిగి ఉండి, పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామాలలో ఎలాంటి సమస్యలు లేకుండా, సమస్యలు సృష్టించే వారినీ బైండోవర్ చేయాలని సూచించారు. అంతకు ముందు ఎలక్షన్స్ సమయంలో సమస్యలు సృష్టించే వారి పై పూర్తి నిఘా పెట్టాలని చెప్పారు. పోలీస్ అధికారులు ఎన్నికల సమయంలో సమస్యలు సృష్టించే వారి పై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సమస్యాత్మక గ్రామాలను విధిగా పర్యటిస్తూ గ్రామాలపై దృష్టిసారించాలన్నారు. జిల్లా ఎలక్షన్ మేనేజ్మెంట్ ప్లాన్ ప్రకారం బందోబస్తు తయారు చేసుకోవాలని సూచించారు. పోలింగ్ రోజు పోలింగ్ స్టేషన్ల దగ్గర 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, అందుకు కావలసిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రాములు, డీఎస్పీ లు మహేష్, శ్రీనివాసులు, రాంరెడ్డి, ఐటీ కోర్ సిబ్బంది, సెక్టరియల్ అధికారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలనలోనే ఓబీసీలకు న్యాయం

- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

కాంగ్రెస్ పార్టీ పాలనలోని ఓబీసీలకు న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్ అన్నారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో నూతనంగా ఎన్నుకోబడిన మండల ఓబీసీ అధ్యక్షులకు నియామక పత్రాలను అందించారు. జిల్లా చైర్మన్ బాల చందర్ గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ బడుగు బలహీన వర్గాలు రాజకీయంగా ఆర్థికంగా ఒక్క కాంగ్రెస్ పార్టీలోని అభివృద్ధి చెందుతారని తెలిపారు. జిల్లాలో ఉన్న 3 అసెంబ్లీ నియోజకవర్గాలలో ఓబీసీలకు పార్టీ తగిన గుర్తింపు వచ్చే ఎన్నికల్లో ఇస్తుందని, పార్టీని అధికారంలోకి ఎందుకు అందరూ సమైక్యంగా పనిచేయాలని సూచించారు. అధికార బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా అసెంబ్లీ సీట్ల కేటాయింపులో కూడా తగిన గుర్తింపు ఇవ్వలేదని అన్నారు. సంక్షేమ పథకాలు ఓ బీసీలకు ఇస్తున్నట్లు ప్రచారం చేసుకుంటూ తీవ్రమైన అన్యాయాలను చేస్తున్నారని ఆరోపించారు. జిల్లా ఓబీసీ సెల్ చైర్మన్ బాల చందర్ గౌడ్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపులో ఓబీసీ విభాగం ముందుండి పనిచేయాలని కోరారు. ఈ సమావేశంలో టీపీసీసీ ఓబీసీ ఉపాధ్యక్షులు వేణుగోపాల్, టీసీ. శ్రీనివాస్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వసంత మీడియా సెల్ కన్వీనర్ సీజే బెనహర్, నాయకులు బెక్కరి అనిత, మధుసూదన్ రెడ్డి, రాఘవేంద్రరాజు, రాఘవేందర్ గౌడ్, షఫీ అహ్మద్, ఫసియొద్దీన్, గోవర్ధన్ గౌడ్, ఖాజా మైనద్దీన్, ఓబీసీ మండల అధ్యక్షులు అడ్డాకుల- కొత్తశ్రీను, మూసాపేట-కావలి నాగేష్ , భూత్పూర్- జైదు శ్రీను, దేవరకద్ర- గోపాల్, కౌకుంట్ల-అంజనేయులు, చిన్నచింతకుంట-కమలాకర్ , మహబూబ్ నగర్ టౌన్-బండి మల్లేష్ , మహబూబ్ నగర్ రూరల్-రాజుగౌడ్, హన్వాడ- పాశం సత్యం, జడ్చర్ల-జి.గోపాల్, బాలానగర్-పొట్లపల్లి యాదయ్య, రాజాపూర్-శేఖర్ గౌడ్, నవాబు పేట-మల్లేష్, మిడ్జిల్-కొంగలి నర్సింలు, జడ్చర్ల టౌన్-కృష్ణయ్య ఈ సమావేశంలో జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు వసంత, బీ అనిత మధుసూదన్ రెడ్డి, సీజే బెనహర్ తదితరులు పాల్గొన్నారు.



# సర్పంచులకు సమాచారమేది..?

- మండల సభలో అధికారులను ప్రశ్నించిన సర్పంచులు
- అలిగిన ఎంపీటీసీలు ఆలస్యంగా ప్రారంభమైన సభ



హన్వాడ : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో సర్పంచులకు సమాచారం లేదని పలువురు సర్పంచులు మండిపడ్డారు బుధవారం ఎంపీపీ బాలరాజ్ అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఎంపీటీసీలు తమకు సమాచారం లేదని అలిగి సమావేశానికి సమయానికి హాజరు కాలేదు. తర్వాత కొంతమంది హాజరు కాలేదు సమయానికి కొంత కొంతమంది ఎంపీటీసీలు హాజరుకాకపోవడంతో లేటుగా సభ ప్రారంభమైంది సమావేశంలో తమకు సమాచారం ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు గ్రామాల్లో నిర్వహించే మహిళా సమాఖ్య సమావేశాలు ప్రజా ప్రతినిధులకు సమాచారం ఇవ్వకుండా నిర్వహిస్తున్నారని అన్నారు ప్రభుత్వ నుండి ఎలాంటి సంక్షేమ పథకాలు వస్తున్నాయి ఎవరికి అందుతున్నాయో ప్రజా ప్రతినిధులు మాకు ఎలాంటి సమాచారం లేదని సభ దృష్టికి తీసుకువచ్చారు దీనిపై ఎంపీడీవో ఎంపీపీ మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులకు సమాచారాన్ని తప్పకుండా అందించాలని భవిష్యత్తులో ఇలాంటి పొరపాటు జరగకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు మూడు నెలల్లో జరిగిన అభివృద్ధి సంక్షేమ పథకాలను శాఖల వారీగా వివరించారు నామమాత్రంగా సభను నిర్వహించారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి విజయనిర్మల రమణారెడ్డి జిల్లా కోఆప్షన్ మెంబర్ అన్వర్ హుస్సేన్ మండల కో ఆప్షన్ మెంబర్ మన్నాన్ తాసిల్దార్ కిష్టయ్య నాయక్ వైస్ ఎంపీపీ లక్ష్మీ మోహన్ , అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీలో చేరిక

**చిన్నంబావి :** మండలంలోని కాలురు గ్రామంలో కే.గజేంద్ర, కే.మహేంద్ర, మంచాలకట్ట కురుమయ్య, వెంకటేశులు, వెంకట్రాముడు, భీముడు చేరిక. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు కట్ట మహేందర్ రెడ్డి, ఎంపీటీసీ వడ్ల రాజు మాజీ ఆధ్వర్యంలో చిన్నంబాయి జడ్పీటీసీ వెంకట్రామమ్మ, చిన్నారెడ్డి, వారికి బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ కొల్లాపూర్ నియోజకవర్గ ప్రాంతంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి వివిధ పార్టీల నుండి బీఆర్ఎస్‌లో బారిగా చేరుతున్నారన్నారు. బీఆర్ఎస్‌ను నమ్మి చేరిన వారికి అన్ని విధాలా అండగా ఉంటామని, నాయకులకు, కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. అందరం



కలిసికట్టుగా బీఆర్ఎస్ కోసం పనిచేయాలని, కొల్లాపూర్ నియోజకవర్గ ప్రాంత అభివృద్దే మన అందరి ధ్యేయం అని, అందరూ భాగస్వాములు కావాలని అన్నారు ఇట్టి కార్యక్రమంలో కాలూరు గ్రామ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రుణమాఫీకి తగ్గట్టుగానే పంట రుణాలు అందజేత

- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి వివరించిన జిల్లా కలెక్టర్



**వనపర్తి :** రైతులకు జరిగిన రుణమాఫీకి తగ్గట్టు రైతులకు తిరిగి పంట రుణాలు రెన్యువల్ అయ్యేవిధంగా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ అన్నారు. బుధవారం సాయంత్రం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ప్రిన్సిపాల్ సెక్రటరిల ద్వారా జిల్లా కలెక్టర్లతో జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో వనపర్తి నుండి కలెక్టర్ పాల్గొన్నారు. రైతు రుణమాఫీ, జిల్లాల వారీగా ఎరువుల నిల్వలు, సమస్యలు, జీఓ నెంబర్ 58, 59 రెగ్యులర్ రైజేషన్, గృహలక్ష్మి, చనిపోయిన ఆసరా పెన్షన్ దారుల నామినికి కొత్తగా ఆసరా పెన్షన్ మంజూరు, సోషల్ వెల్ఫేర్ ద్వారా ఇళ్ళ స్థలాల పంపిణీ, తెలంగాణకు హరితహారంపై సమీక్ష నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో 34985 రైతులకు రూ.194.15 కోట్లు రుణమాఫీ చేశామన్నారు. రుణమాఫీ పొందిన రైతులకు తిరిగి పంట రుణాలు పొందేవిధంగా ఇప్పటికే బ్యాంకర్లకు, వ్యవసాయ అధికారులకు ఆదేశాలు జారీ చేసి క్రమం తప్పకుండా పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలియజేశారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి వివరిస్తూ రుణమాఫీ జరిగిన మొత్తం రైతుకు పంట రుణాలుగ రెన్యువల్ పొందాలనేది ప్రభుత్వ లక్ష్యమన్నారు. రాష్ట్రంలో ఎరువులకు కొరత లేదని, ప్రతి ఎరువుల డీలర్ షాప్ ముందు రోజువారీగా ఎరువుల నిలువ లు సూచిక బోర్డుపై రాసేవిధంగా ఆదేశాలు ఇవ్వాలని సూచించారు. కృత్రిమ కొరత చుపించండానికి ప్రయత్నం చేస్తే చర్యలు తీసుకోవాలని తెలిపారు. జీఓ 58పై దరఖాస్తులు పరిశీలించి అర్హత ఉన్నవారికి పట్టాలు ఇచ్చేవిధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. గృహలక్ష్మి పథకంలో దరఖాస్తు చేసుకున్న వాటిని పరిశీలించి అర్హత ఉన్న వారికి తెలుగులో మంజూరు ఉత్తర్వులు జారీ చేయాలని తెలియజేశారు. ఆసరా పెన్షన్ పొందుతూ మరణించిన లబ్ధిదారుల స్థానంలో వారి నమినీలకు ఆసరా పెన్షన్ మంజూరు చేసే ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని సూచించారు. సోషల్ వెల్ఫేర్ ఇళ్ళ పట్టాలు ఇచ్చే కార్యక్రమం వారం రోజుల్లో పూర్తి చేయాలన్నారు. నూతన గ్రామపంచాయతీ భవనాల నిర్మాణం పనులు వేగవం తం చేయాలని ఆదేశించారు. హరితహారం, హరిత వనాలు లక్ష్యం మేరకు పూర్తి చేయాలనీ సూచించారు. ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించాలని, ఇప్పటికే జిల్లాలకు ఇచ్చిన లక్ష్యం మేరకు ఆయిల్ పామ్ పంట సాగు చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అక్టోబర్ చివరి వరకు ఇచ్చిన లక్ష్యం పూర్తి కావాలని తెలియజేశారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ ఎస్.తిరుపతి రావు, జిల్లా వ్యవసాయ అధికారి సుధాకర్, జిల్లా అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి, డీఆర్‌డీఓ నర్సింహులు, డీపీఓ సురేష్, ఆర్డీవో పద్మావతి, లీడ్ బ్యాంక్ మేనేజర్ అమోల్ పవార్, ఈఈ పంచాయతీ రాజ్ మల్లయ్య పాల్గొన్నారు.

# రుణాలు అందించినప్పుడే సంపద సృష్టిస్తాం

- జిల్లా పరిషత్ చైర్మన్ ఆర్.లోకనాథ్ రెడ్డి

**వనపర్తి :** బ్యాంకులు సాధారణ వ్యక్తులకు అందుబాటులో ఉండి ఉదారం గా రుణాలు అందించినప్పుడే సంపద సృష్టించడం సులువవుతుందనీ జిల్లా పరిషత్ చైర్మన్ ఆర్.లోక్‌నాథ్ రెడ్డి అన్నారు. బుధవారం సమీకృత కార్యాల యాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ అధ్యక్షతన జరిగిన త్రైమాసిక బ్యాంకర్ల జిల్లాస్థాయి సంప్రదింపులు, సమీక్షా సమావేశానికి జిల్లా పరిషత్ చైర్మన్ హాజరయ్యారు. బ్యాంకర్ల జిల్లాస్థాయి సమీక్ష సమావేశంలో పాల్గొన్న జడ్పి చైర్మన్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో సారవంత మైన భూములు సాగు, తాగునీరుతోపాటు కష్టపడి పనిచేసే వాళ్ల పుష్కలంగా ఉన్నారని వారికి బ్యాంకర్ల నుండి సరైన అవగాహన ప్రోత్సాహం లేకపోవడం వల్ల 100శాతం లక్ష్యాలను సాధించలేక పోతున్నామన్నారు. గతంతో పోలిస్తే ఇప్పుడు మంచి ఫలితాలే సాధిస్తున్నప్పటికీ 100శాతం లక్ష్యాలు సాధించేందుకు బ్యాంకర్లు అధికారులు సమన్వయంతో పనిచేసి సాధారణ ప్రజలకు, చిన్న సన్న కారు రైతులకు సైతం రుణాలు సులువుగా అందించే విధంగా కృషి చేయాలని సూచించారు. జిల్లాలో నిర్మాణ రంగంలో పనిచేసే వివిధ రంగాల కార్మికులు ఉన్నప్పటికీ వారికి సరైన గుర్తింపు కార్డులు లేకపోవడం వల్ల బ్యాంకుల దగ్గర వాటిని చూపించి రుణాలు పొందలేని పరిస్థితిలో ఉన్నారని అందువల్ల అలాంటి వారికి గుర్తింపు కార్డులు ఇచ్చే విధంగా ఏదైనా అవకాశం ఉంటే చూడాలని కలెక్టర్‌ను కోరారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా జిల్లాలో 34,985 మంది రైతులకు 1094.15 కోట్ల రూపాయల రుణమాఫీ చేశామని, ఇప్పుడు రైతులందరికీ కొత్తగా రుణాలు పొందేందుకు అర్హత సాధించినందున బ్యాంకర్లు లోన్ మేళాలు పెట్టి రైతులకు కొత్త రుణాలు మంజూరు చేయాలని ఆదేశించారు. దీని కొరకు రైతు వేదికలను వేదికగా చేసుకోవాలని బ్యాంకర్లను, జిల్లా వ్యవసాయ అధికారినీ సూచించారు. అదేవిధంగా కొంతమంది రైతులు పంటనునాకు తీసుకొని వారి ఖాతాలు మాత్రం ట్యాలి కానీ వారు కొంతమంది ఉన్నారని, వ్యవసాయ శాఖ అధికారుల తో సమన్వయం చేసుకొని ఖాతాల వివరాలు ఇస్తే వెంటనే రణమాఫి రైతు ఖాతాలో జమ అవుతుందన్నారు. అనంతరం జూన్ 30 వరకు బ్యాంకర్ల ద్వారా సాధించిన లక్ష్యాలపై సమీక్షిస్తూ రైతులకు కొత్త ప్రాబ్లలు 20307 కోట్ల రూపా యలు ఇవ్వాల్సి ఉండగా కేవలము 188.01 కోట్ల రుణాలు మాత్రమే ఇవ్వడం పై కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. వెంటనే ఎస్ఎల్‌బీసీ, ఆర్బీఐకి ఫిర్యాదు చేయనున్నట్లు హెచ్చరించారు. ముఖ్యంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొత్తగా క్రాప్‌లోన్ లు ఇవ్వడంలో విఫలమయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వచ్చే రెండు నెలల్లో లక్ష్యానికి అనుగుణంగా కనీసం 50శాతం రుణాలు పూర్తి చేయాలని ఆదేశించారు. ఇందుకు బ్యాంకర్లందరూ రుణాలు ఇచ్చేస్తామని హామీ ఇచ్చారు. జిల్లాలో పంట ఉత్పత్తితో పాటుగ పంట ప్రాసెసింగ్ కొరకు అవసర మైన మేరకు రైతులకు రుణాలు ఉదారంగా అందించాలని బ్యాంకర్లను ఆదేశిం



చారు. ఎంఎస్ఎం ఈ రుణ లక్ష్యాలపై సమీక్షిస్తూ జిల్లాలో 119.07 కోట్లకు, రూ.45.42 కోట్ల రుణాలు ఇచ్చి 38శాతం లక్ష్యం సాధించినట్లు తెలిపారు. పీఎం, ఈజీపీ, పీఎంఎఫ్ఎం ఈ రుణాలకు సంబంధించి 96 దరఖాస్తులకు, ఇంకా 36 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని వాటిని సైతం త్వరగా పూర్తి చేయాలని సూచించారు. జిల్లాలో పాల ఉత్పత్తి పెంచాల్సిన అవసరము చాలా ఉందని దీనిని దృష్టిలో ఉంచుకొని స్వయం సహాయక సంఘాలతో సమన్వయం చేసుకొని పాడి పశువులకు రుణాలు ఉదారంగా ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్సీ ఎస్టీ రుణాలు సైతం లక్ష్యం మేరకు పూర్తి చేయాలని ఆదేశించారు వచ్చే త్రైమాసిగా సమావేశానికి అన్ని బ్యాంకులు మంచి ఫలితాలు సాధించినట్లు కనిపించాలని తెలిపారు. అనంతరం వనపర్తి జిల్లా వార్షిక రుణ ప్రణాళిక పుస్తకాన్ని ఆవిష్కరించారు. సమీక్ష సమావేశంలో ఆర్బీఐ ఎండీఓ తేజ దీప్తి బెహరా, నాబార్డ్ ఏజీఎం పి.అఖిల్, లీడ్ బ్యాంకు మేనేజర్ అమోల్ పవార్, డీఆర్‌డీఓ నరసింహులు, వ్యవసాయ శాఖ అధికారి సుధాకర్, వివిధ శాఖల అధికారులు, బ్యాంకు మేనేజర్లు పాల్గొన్నారు.

# శివంగులైన అంగన్వాడీలు

- కలెక్టరేట్ గేట్లు ఎక్కి దుంకిన మహిళలు
- మూడు గంటలు సాగిన ధర్నా

**వనపర్తి :** తమ సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం దారు ణం అంటూ అంగన్వాడీలు శివంగుల అవతారం ఎత్తారు. తమ పోరాటానికి ప్రభుత్వం దిగి రాకపోవడం ఏమిటని ఆగ్రహించారు. తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు వనపర్తి రాజీవ్ చౌక్‌లో మానవహారం 45నిమిషాలు జరిపి అనంతము భారీ ర్యాలీ నిర్వహించి కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని బుధవారం సమరశీలంగా నిర్వహిం చారు. అంగన్వాడీ టీచర్లు హెల్పర్లు శివంగులై కలెక్టరేట్ గేట్లు ఎక్కిదించారు. గేట్లు దొబ్బారు. మూడు గంటలపాటు సమరశీలంగా పోరాటం నిర్వహించారు.





గత 11 రోజులుగా చట్ట ప్రకారం శాంతియుతంగా నిరవధిక సమ్మె నిర్వహిస్తున్న ప్రభుత్వం చాలా మొండిగా వ్యవహరిస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాళా లు పగలగొట్టి అది సెంటర్లకు తాళాలు పగలగొట్టారని, మల్ల కొత్త తాళాలు వేశారు. తప్ప సెంటర్లు నడిపే స్థితిలో ఎవరూ లేరన్నారు. అంగన్వాడీల సమస్య లు తక్షణం పరిష్కరించి సమ్మెను విరమింపజేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, అంగన్వాడీలకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ చెల్లించాలన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ 10 లక్షలు టీచర్కు ఐదు లక్షలు హెల్పర్‌కు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏం.రాజు, జిల్లా ఉపాధ్యక్షులు బి నిక్సన్, జిల్లా సహాయ కార్యదర్శి ఆర్ ఎస్ రమేష్, గోపాలకృష్ణ, ఎస్. రాము, నందిమల్ల రాములు, అంగన్వాడీ యూనియన్ నాయకులు రమాదేవి, అరుణ, విజయ, పద్మ, రాధా, వెంకటేశ్వరమ్మ, భాగ్యలక్ష్మి, విజయలక్ష్మి, ఇందిరా పాల్గొన్నారు.

# మహిళా చట్టాల వినియోగంతోని సమ సమాజం నిర్మాణం

- లోకదాలత్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ జి.ఉత్తరయ్య

**వనపర్తి :** మహిళా చట్టాల వినియోగంతోని సమ సమాజం నిర్మాణం రూపుదిద్దుకుంటుందని వనపర్తి లోక్ అదాలత్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ జి.ఉత్తర య్య అన్నారు. బుధవారం గోపాల్పేట ప్రభుత్వ జూనియర్ కళాశాల, బుద్దారం ఎస్సీ బాలికల గురుకుల విద్యాలయంలో లోకదాలతో సంస్థ ఆధ్వర్యంలో విద్యా ర్థులకు జరిగిన చట్టాలపై అవగాహన సదస్సు లో పాల్గొని ఆయన మాట్లాడా రు. మహిళలకు బాలికలకు ప్రత్యేక చట్టాలు ఉన్నాయని వాటి పట్ల అవగాహన పెంచుకుని వినియోగించుకుంటే ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయన్నారు. మహిళ లకు రాజ్యాంగం ప్రసాదించిన హక్కులను చట్టాలు కాపాడుతున్నాయని వివరిం చారు, బాలికలు న్యాయశాస్త్రంలో ఆసక్తికరపరచి రాణించాలని సూచించారు. ఆపదలో ఉన్న బాలికలు మహిళలు సఖి కేంద్రాన్ని ఆశ్రయించి సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. మైనర్స్ మోటార్ వెహికల్స్ అతివేగంగా త్రిబుల్ రైడింగ్‌తో నడపకూడదు, నడిపేటప్పుడు లైసెన్సు, హెల్మెట్ తప్పనిసరి గా ఉండాలి. వస్తువుల కొనుగోలులో కల్తీ జరిగిన అన్యాయం జరిగిన వినియో




దారుల పోరని ఆశ్రయించాలని చెప్పారు. ఈ సందర్భంగా న్యాయవాదుల సం ఘం ఉపాధ్యక్షులు సఖి కేంద్రం లీగల్ కౌన్సిల్ దేగల కృష్ణయ్య మహిళా చట్టాల పై అవగాహన కల్పించారు. గోపాల్పేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ లావణ్య లెక్చరర్స్ రాము, శేషయ్య, గురుకుల విద్యాలయం ప్రధానాచార్యురాలు శ్రీమతి ఆరోగ్యం, లెక్చరర్స్ జానకి, పద్మ, వెంకటస్వామి, విద్యార్థినీ విద్యార్థులు, లోకదాలత్ సిబ్బంది మనివర్ధన్ రావు, శేఖర్, నరేష్ గౌడ్ పాల్గొన్నారు.

## రోడ్డు వెడల్పు బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి

**పెబ్బేరు :** పెబ్బేరు రోడ్డు విస్తరణలో భాగంగా పెబ్బేరు చౌరస్తా నుంచి జూరాల ప్రధాన కాలువ వరకు ఇళ్లను కోల్పోతున్న బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని పెబ్బేరు టౌన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో బుధవారం ఎమ్మార్వోకు,



స్థానిక ఎస్సై, మున్సిపల్ కమిషనర్‌కు మున్సిపల్ చైర్మన్‌కు వినతి పత్రాన్ని అంద జేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు విస్తరణలో భాగంగా ఇరువె పులా ఇళ్లను కోల్పోతున్న ఇంటి యజమానులకు ప్రభుత్వం నుంచి నష్టపరిహా రం చెల్లిస్తామని ఎలాంటి హామీ ఇవ్వకుండానే ఇళ్లను పడగొట్టడానికి పూనుకో వడం సరికాదన్నారు. ఇప్పటి వరకు మునిసిపల్ కమిషనర్ కానీ పాలకవర్గం గాని ఎలాంటి భరోసా ఇవ్వలేదని ఆరోపించారు. రోడ్డు వెడల్పుకు మేము వ్యతిరే ఒకం కాదని నష్టపోయిన వారికి స్పష్ట మైన హామీ ఇవ్వాలన్నారు. రోడ్డు విస్తరణ లో భాగంగా ఎక్కువగా నష్టపోతున్న ఇళ్లు, షాపులు ఎక్కువగా పేదలవే కానుక ప్రభుత్వం స్పందించి న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ టౌన్ అధ్యక్షుడు కారుపాకల వెంకటరాములు, గంధం రాజు, బుర్ర మోనిరాములు యాదవ్, దయాకర్ రెడ్డి, షకీల్, సునీల్, రాములు, సాయి పాల్గొన్నారు.

## క్రాప్‌లోన్‌లు రైతులు ఇవ్వాల్సిందే.. : కలెక్టర్

**వనపర్తి :** క్రాప్‌లోన్ కావలసిన రైతులు తమ ఖాతాలు ఉన్న బ్యాంకుల ను సంప్రదించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ సూచించారు. బుధవారం ఉదయం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన బ్యాంకర్ల సంప్రదిం పులు, సమన్వయ సమావేశంలో కొత్త క్రాప్ రుణాలపై సమీక్షా సందర్భంగా కలెక్టర్ కొత్త క్రాప్‌రుణాలపై సమీక్ష నిర్వహించి బ్యాంకర్ల పై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా లక్ష రూపాయల వరకు రుణ మాఫి చేసి రైతుల లోన్ అకౌంట్‌లో జమ చేసినందున రుణ మాఫీ అయిన రైతులు అందరూ కొత్త రుణాలకు అర్హులేనని తెలిపారు. స్పందించిన బ్యాంకర్లు రైతులు కొత్త రుణాలు తీసుకోడానికి ముందుకు రావడం లేదని తెలిపారు. అందువల్ల కొత్త క్రాప్‌లోన్ కావలసిన రైతులు బ్యాంకులను సంప్రదించే విధంగా ఏఈఓలు అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు.

## ఓటు నమోదుపై అవగాహన

**ఆత్మకూర్ :** ఆత్మకూరు పట్టణంలో బుధవారం సాయంత్రం పోలీస్ స్టేషన్ ముందర ఓటు నమోదుపై అవగాహన కార్యక్రమం రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల తాసిల్దార్ రాజు మాట్లాడుతూ నియోజకవర్గ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం మండలంలో ఓటు నమోదుపై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అందులో భాగంగా ఇటి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వివి ప్యాట్ నమోదుపై ప్రజలకు అవగాహన కల్పించారు . ఇటి కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గాయత్రి రవికుమార్, వైస్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి, కమిషనర్ నాగరాజు, ఎస్ఐ నరేందర్, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రెగ్యులరైజ్ చేయాలని చీపురు పట్టిన సమగ్ర శిక్ష ఉద్యోగులు



**వనపర్తి :** తమ సమస్యలను పరిష్కరిస్తూ రెగ్యులరైజ్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వ వైఖరి నిరసిస్తూ సమగ్ర శిక్ష విద్యాశాఖ ఒప్పంద ఉద్యోగులు చీపురు పట్టి తమ నిరసనను వ్యక్తం చేశారు. సమస్యల పరిష్కారం కోసం జిల్లా కేంద్రంలోని మర్రికుంటలో సమగ్ర శిక్ష ఉద్యోగులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు బుధవారానికి 23వ రోజుకు చేరుకున్నాయి. తమ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం మొగ్గు చూపకపోవడంతో వనపర్తి పట్టణం లోని సమగ్ర శిక్ష విద్యాశాఖ ఒప్పంద ఉద్యోగులు బుధవారం భారీ ర్యాలీ నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని గాంధీ చౌక్ నుంచి ఉదయం 10 గంటలకు గాంధీజీ విగ్రహానికి పూలమాలవేసిన ర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని గాంధీజీ విగ్రహానికి అందజేసి నిరసనను తెలిపారు. సత్యవాహింస మార్గాల ద్వారా ఎన్నో విజయాలను సాధించిన గాంధీజీ ద్వారా ఈ ప్రభుత్వ వైఖరిని సానుకూ లంగా పరిష్కరించేలా సీఎం కేసీఆర్ బుద్దిని మార్చాలంటూ వేడుకున్నారు. అక్కడి నుండి చీపురు కట్టలు చేతబట్టి ప్రదర్శిస్తూ అంబేద్కర్ చౌక్ మీదుగా వెళ్లి అక్కడ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి వినతిపత్రం సమర్పించారు. అక్కడి నుండి పాలిటెక్నిక్ కళాశాల వరకు ర్యాలీగా వెళ్లి అక్కడ చీపుర్లతో రోడ్లు ఊడ్చి నిరసన తెలిపారు. అనంతరం జేఏసీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అబ్దుల్ ఖదీర్, చంద్రశేఖర్‌లు మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఒప్పంద ఉద్యోగుల శాఖ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ ఖదీర్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, కోశాధికారి బాలవర్ధన్, సహాయ కార్యదర్శిలు ఉమామహేశ్వర్ రెడ్డి, సౌమ్యరాణి, శ్రీనాథ్, వెంకటయ్య, మీడియా ఇన్చార్జి మహమ్మద్ వహీద్, రవి, మహిళా అధ్యక్షురాలు అరుణ పాల్గొన్నారు.

## వినాయక పూజలో పాల్గొన్న జడ్పీటీసీ

**చిన్నంబావి :** చిన్నంబావి మండల బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చిన్నారెడ్డి, కొప్పునూర్ గ్రామ సర్పంచ్ నంది కౌసల్య, మాజీ సొసైటీ డైరెక్టర్ రాజేశ్వర్ రెడ్డి, ఉపసర్పంచ్ ఆనంద్ యాదవ్, సొసైటీ డైరెక్టర్ డేగ శేఖర్ యాదవ్, జూల రాజు యాదవ్, వెంకటస్వామి, ఫారుక్ పాష, సర్ధార్ పాశ, సింగిరాల బ్రహ్మం, వీపానగండ్ల డీజే సింగర్ నాగులు, క్రాంతి కుమార్, కమ్మరి వినోద్ కుమార్, బొడ్రాయి లింగన్న, సాయి, శివ, కార్తిక్, ఉదయ్, వినోద్, బాలు, ఆనంద, అనిల్, రాఘవేంద్ర పూజలో పాల్గొన్నారు.

## మహిళా బిల్లుపై సంబరం

**ఆత్మకూరు :** ఆత్మకూరు పట్టణంలో మున్సిపల్ కార్యాలయం నందు బుధవారం లోక్‌సభలో మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టిన సందర్భంగా మిఠాయిలు పంచుకుని సంతోషం వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా బిల్లు పార్లమెంటల్ ప్రవేశపెట్టడంలో ఎమ్మెల్సీ కవిత చేసిన పోరాట ఫలితంగా మహిళా బిల్లు వచ్చినట్లు పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో మహిళా కౌన్సిలర్లు యాదమ్మ, నాగలక్ష్మి, కో-ఆప్షన్ సభ్యులు జ్యోతి పాల్గొన్నారు.

## బైక్ ఢీకొని వ్యక్తి మృతి

**ఆత్మకూర్ :** అమరచింత మండల పరిధిలోని నందిమల్ల ఎక్స్ రోడ్డు కు చెందిన ఎరుకలి చిన్న చెన్నయ్య (45) బైకు ప్రమాదంలో మరణించడం జరిగింది . 108 వాహనం నందు ఆత్మకూరు ప్రభుత్వాసుపత్రికి తెచ్చారు .ఈ సందర్భంగా ఆసుపత్రి సమీపంలో. సంఘటనకు సంబంధించింది కుటుంబ సభ్యులు అన్నగారు పెద్ద చెన్నయ్య విలేకరులతో మాట్లాడుతూ.. అమరచింత సమీపంలో గల హెచ్ పి పెట్రోల్ పంపు దగ్గర డీసీఎం, బైక్ ప్రమాదంలో చనిపోయినట్లు ఇతనికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారని ఆయన తెలిపారు. ఈ విషయమై మండలంలో అమరచింత మండల ఎస్సై గారికి ఫిర్యాదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

## పత్తిలో గులాబీ రంగు పురుగు సంకేతాల కోసం తనిఖీ

**నవతెలంగాణ- మహబూబ్‌నగర్**



ఇటీవల, పంజాబ్ రాష్ట్రంలో పత్తి విత్తిన కొన్ని ప్రాంతాలు గులాబీ రంగు కాయతొలుచు పురుగుల బారిన పడ్డాయి. ముందుగా విత్తిన పత్తి పంట 60 మరియు 80 రోజుల మధ్య వయస్సు ఉన్నందున, పత్తి సాగు చేసే రైతులు గులాబీ రంగు కాయతొలుచు పురుగు సమస్య ను సమర్థవంతంగా ఎదుర్కోవటానికి అందుబాటులో ఉన్న అన్ని నిర్వహణ వ్యూహాలను ఏకీకృతం చేయడం చాలా ముఖ్యం. అప్పుడు మాత్రమే ఈ గులాబీ రంగు కాయ తొలుచు పురుగు సమస్య ను అంతం చేయగలరు. "గులాబీ రంగు కాయతొలుచు పురుగు, కాయ లోకి చొచ్చుకుపోతుంది. అందువల్ల బయటి నుండి దీనిని గుర్తించటం కష్టం. కావున రైతులు అప్రమత్తంగా ఉండడం, పూలు, పత్తి కాయ లను పరిశీలించడం ద్వారా గులాబీ రంగు కాయతొలుచు పురుగుల సంకేతాలను వెంటనే గుర్తించి తక్షణ చర్యలు తీసుకోవడం మంచి ది" అని గోద్రెజ్ అగ్రోవెట్ లిమిటెడ్ క్రాప్ ప్రొటెక్షన్ బిజినెస్ సీఈఓ రాజవేలు ఎన్.కె. అన్నారు. ఆయన వెల్లడించే దాని ప్రకారం, ఈ ముప్పును ఎదుర్కో వడానికి స్వల్పకాలిక పత్తి రకాలను అవలంబించడం, ఈ పురుగుల అభివృద్ధి నిరోధించడానికి పంట మార్పిడి విధానం అనుసరించటం, పంట అవశేషాల ను నాశనం చేయటం మరియు నత్రజనితో కూడిన ఎరువులను మెరుగ్గా వినియోగించటం వంటివి చేయడం ద్వారా ముప్పు తప్పించుకోవచ్చు.

## విద్యార్థులకు బహుమతుల ప్రధానం

**వీపనగండ్ల :** మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో స్వచ్ఛత సేవా కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పారిశుధ్యం పై ఉపన్యాస పోటీలను నిర్వహించారు ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎంపీడీవో కథలప్ప, గ్రామ సర్పంచ్ నరసింహారెడ్డి, కస్తూర్బా గాంధీ పాఠశాల ఎస్ ఓ అరుణ బహుమతులు ప్రధానం చేశారు.

## మహిళా రిజర్వేషన్ బిల్లును స్వాగతిస్తున్నాం

**పెబ్బేరు :** చట్టసభ లలో మహిళలకు 33% కోట రిజర్వేషన్ కల్పిస్తూ బిల్లు ప్రవేశపెట్టడాన్ని స్వాగతిస్తున్నట్లు మాజీ ఎంపీపీ, ఎంపీపీల సంఘం జిల్లా కార్యదర్శి సుజాత రాజశేఖర్ అన్నారు. బుధవారం పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలోని తెదేపా కార్యాలయంలో మహిళా రిజర్వేషన్ బిల్లుపై ఆమె మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ బిల్లు మహిళల గౌరవాన్ని మరింత పెంచిందని ఆకాంక్షించారు. మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని, ఈ బిల్లు ద్వారా చట్టసభలలో మహిళా ప్రాధాన్యత పెరిగినందుకు మహిళలకు చట్టాలపై మరింత పట్టు వస్తుందని, ప్రతి మహిళ సామాజిక, ఆర్థిక, రాజకీయంగా ఎదగాలన్నారు. చట్టసభలలో ప్రవేశించి భారత రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్ హక్కు ద్వారా చట్టాలు చేసే దిశగా పయనించాలని మహిళలను ఆమె కోరారు. ఈ సందర్భంగా మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వానికి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## వ్యాక్సిన్లను తీసుకొని ఆరోగ్యంగా ఉండాలి

**మదనాపురం :** సమయానికి వ్యాక్సిన్లను వేయించుకొని ఆరోగ్యంగా ఉండాలని డాక్టర్ రతన్ కుమార్ అన్నారు. మండలంలోని దుప్పల్లి గ్రామ ఆరోగ్య కేంద్రంలో బుధవారం గర్భిణీలకు, చిన్న పిల్లలకు వ్యాక్సిన్లను ఇచ్చి మాట్లాడారు. నిర్దిష్ట సమయంలో వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచిం చారు. అనంతరం షుగర్, బీపిలతో బాధపడుతున్న వారికి మందులను అంద జేసి అవగాహన కల్పించారు. బలమైన ఆహారాన్ని తీసుకోవాలని వెల్లడిం చారు. కార్యక్రమంలో ఏఎన్ఎం శ్రీదేవి, ఆశా కార్యకర్తలు జిలేఖ బేగం,సలీమ, భాగ్యరాణి శాయాది, తదితరులు ఉన్నారు.

## విద్యుదీకరణ పనుల తనిఖీ



**రేవల్లి :** గత మూడు సంవత్సరాల నుండి పెండింగ్‌లో ఉండి, కొంకల పల్లి గ్రామంలో ఆర్అండ్ఆర్ సెంటర్ విద్యుదీకరణ పనులు మొద లుపెట్టిన వారంలోపు, 11కేవీ, ఎల్టి లైన్ పనులు పూర్తి అయినాయని రేవల్లి మండల విద్యుత్ అధికారి శ్రీశైలం చెప్పిన వెంటనే, వనపర్తి జిల్లా సూపరిం టెండింగ్ ఇంజనీర్ నాగేంద్ర కుమార్ కొంకలపల్లి ఆర్అండ్ ఆర్ సెంటర్లో పూర్తి అయిన పనులను తనిఖీ చేయుటకు గాను బుధవారం ఉదయం కొంకలపల్లికి వచ్చారు. రావ డంతోనే ఆర్అండ్ఆర్ సెంటర్ విద్యుదీకరణ పనుల ను చూసి, రేవల్లి మండల విద్యుత్ అధికారిని అభి నందించారు. అది కూడా వారం పది రోజులలో చాలా పెద్ద పని అయినటువంటి ఆర్అండ్ఆర్ సెంటర్ కొంకల పల్లి విద్యుదీకరణ పనులను పూర్తి చేయడం అనేది ఆశా మాషి విషయం కాదన్నారు. అదేవిధంగాకొంకలపల్లి గ్రామ సర్పంచ్, గ్రామ ప్రజలు కూడా శ్రీశైలం ఏఈని అభినందిం చారు.



## బోగస్ ఓటర్లను వెంటనే తొలగించాలి



**వనపర్తి :** బోగస్ ఓటర్లను, మరణించిన వారి పేర్లను గుర్తించి వెంటనే తొలగించాలని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్ రాష్ట్ర ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ కార్యాలయంలో ఆయన బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేంద్ర ప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ జిల్లాలో ఓటర్ జాబితాలో అవకతవకలు ఉన్నవి, మరణించిన ఓట్లను బీఎల్ఓ ప్రాథమిక విచారణ గానీ, వీఆర్వో గానీ జననం, మరణాల పరిశీలించి ఈ ఓట్లు తీసేయాలంటే జిల్లాలో ఉండే యంత్రాంగం గానీ, ఎమ్మార్వో గానీ పేరుకే ఎలక్షన్ కమిషన్ను గౌరవిస్తున్నట్టు కనిపిస్తోందన్నారు. పార్టీల వివరణ తీసుకోకుండా కచ్చితంగా అవకాశం ఉన్న తీసివేయడం లేదని, ఓటర్ లిస్టు మండల స్థాయిలో కూడా చెప్పవలసిన అవసరం ఉందన్నారు. ఓటర్ లిస్టులను అన్ని పార్టీల జిల్లా అధ్యక్షులతో సమావేశం ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి, మత్స్యకార సంఘం జిల్లా అధ్యక్షులు నందిమల్ల యాదయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పర్వతాలు, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దివాకర్ యాదవ్, వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ డి వెంకటేష్, సేవాదళ్ జిల్లా అధ్యక్షులు జానకి రాములు, వనపర్తి మండల అధ్యక్షులు వెంకట్ నారాయణ, గోపాల్పేట్ మండల అధ్యక్షులు గణేష్ గౌడ్, పెద్దమందడి మండల అధ్యక్షులు పెంటన్న పాల్గొన్నారు.

## ఒప్పంద వేతనాలు అమలు చేయాలి

**వనపర్తి :** ఆర్టీసీ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఒప్పంద వేదనాలను వెంటనే అమలు చేయాలని ఆర్టీసీ ఎస్‌డబ్ల్యూఎఫ్ వనపర్తి డిపో కార్యదర్శి ఏ.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థల్లో రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థను విలీనం చేస్తూ గెజిట్‌లో విడుదల చేసిన నేపథ్యంలో అయన బుధ వారం స్పందించారు. ఈ సందర్భంగా డిపో అధ్యక్ష, కార్యదర్శులు స్వామి, కృష్ణయ్య మాట్లాడుతూ ఆర్టీసీ సంస్థను ప్రభుత్వంలో విలీనం చేస్తూ విడుదల చేయడం ఆనందంగా ఉందని తెలిపారు. ప్రభుత్వం పెట్టిన బిల్ కాస్త చట్టం అయిందన్నారు. ఆ చట్టం ఈనెల 15 నుండి అమలులోకి వస్తుందన్నారు. అయితే ఏ చట్టం అమలు కావాలన్నా, దానికి అవసరం అయిన రూల్స్ తయారు చేయాలని, అపుడే అమలులోకి వస్తుందన్నారు. అలా అమల్లోకి రావాలంటే కార్మికులు



ఎదురు చూస్తున్న జీతాలు పెంపు, ఉద్యోగ భద్రత, రెగ్యులేషన్స్, వైద్యం, సంక్షేమ పథకాలు వంటి వాటన్నింటిపైన రూల్స్ తయారు చేసి అమోదించిన తర్వాతే అమలులోకి వస్తా యన్నారు. అందుకని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే పరిష్కారం చేయాల్సిన 2017, 2021 వేతన ఒప్పందాలు, 2013 అరియర్స్, సీసీఎస్ బకాయిలు వంటి వాటితో పాటు డిఏ అరియర్స్ చెల్లింపుల పై కూడా స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. వాటిని కూడా ఆర్టీసీలోని కార్మిక సంఘాలతో చర్చించి మెజారిటీ కార్మికు లకు ప్రయోజనం కలిగేలా చూడాలని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ అనుభవంలో వచ్చిన ఇబ్బందులు ఇక్కడ రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్మికులకు నష్టం జరిగే చర్యలు ఉంటే పోరాడైనా సరే తమ హక్కులను సాధించుకునేందుకు ఆర్టీసీ కార్మికులు సిద్ధం గా ఉండాలని వారు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
నాగర్ కర్నూల్
గురువారం | సెప్టెంబర్ 21, 2023 | www.navatelangana.com

## ఎన్నికల్లో రిజర్వేషన్ అమలు చేయాలి

**కొల్లాపూర్ రూరల్ :** చిత్తశుద్ధి ఉంటే ఎలాంటి కండిషన్లు లేకుండా 2023-24 అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో 33శాతం కులాల వారిగా రిజర్వేషన్ అమలు చేయాలని తెలంగాణ దళిత దండు రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బచ్చల కూర బాలరాజు బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మహిళా రిజర్వేషన్ స్వాగతిస్తున్నాం. కానీ ఓబీసీ కోట సంగతి ఏంది? చేయాలనుకుంటే డీలిమిటేషన్ తర్వాత ఎందుకు చేయాలన్నారు. ఎన్నో ఏండ్లుగా సముచిత స్థానం ఇవ్వని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళ రిజర్వేషన్ ఇవ్వకుండా మోసం చేశాయన్నారు. ఇప్పుడు రిజర్వేషన్లను ఎత్తివేస్తారా లేదా ఉన్నటువంటి రిజర్వేషన్లలో 33శాతం కల్పిస్తారా స్పష్టమైన ప్రకటన చేయాలని పేర్కొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**వంగూరు :** వినుత సంక్షేమ పథకాల అమలుతో అన్ని వర్గాల ప్రజలకు అందిస్తూ సీఎం కేసీఆర్ పాలనలో తెలంగాణ ప్రభుత్వం దేశంలోనే ముందంజలో ఉందని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా వంగూర్ మండలంలోని పోల్కంపల్లి శ్యామలమ్మకు రూ.27వేలు, వెంకటాపూర్ కృష్ణయ్యకు రూ.60వేలు, రంగాపూర్ లక్ష్మమ్మకు రూ18వేలు, ఉప్పలపాడు ధర్మయ్యకు రూ.44వేలు, తిరుమలగిరి గ్రామానికి చెందిన లతకు రూ.16వేల చెక్కులను బుధవారం అచ్చంపేట ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు లబ్దిదారులకు అందజేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, జిల్లా కో-ఆప్షన్ సభ్యులు హమీద్, లాల్ యాదవ్, కేటీఆర్ సేవా సమితి జిల్లా అధ్యక్షుడు అంకు సురేందర్, రవి యాదవ్, పుప్పల రవీందర్, సయ్యద్ నిజాముద్దీన్ పాల్గొన్నారు.

## 'సోనియా గాంధీ మాట తప్పరు'



**బల్మూరు :** కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ మాట ఇచ్చారంటే నిలబెట్టుకుంటారని మాట తప్పరని డీసీసీ అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. బుధవారం మండలంలోని లక్ష్మీపల్లి గ్రామంలో గ్రామస్తులతో ముచ్చటించారు. ఇటీవల జరిగిన కాంగ్రెస్ విజయ భేరి సభలో ప్రధానంగా ఆరు అంశాలపై సోనియాగాంధీ హామీ ఇచ్చారని అవి ప్రజలందరికీ ఉపయోగపడేలా ఉంటాయన్నారు. సోనియాగాంధీ హామీ ఇచ్చిన ఆరు అంశాలు ప్రజలకు వివరిస్తూ వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**బిజినేపల్లి :** మండల కేంద్రానికి చెందిన దాసర్ల సుమిత్ర అనే మహిళ మంగళవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందింది. మృతురాలి కుటుంబాన్ని బుధవారం మండల రైతు సమితి అధ్యక్షులు నెల్లికంటి మహేశ్వర్ రెడ్డి పరామర్శించి. రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట బిజినేపల్లి ఎంపీటీసీ చీర్ణం బాలస్వామి, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థికి క్రికెట్ కిట్ పంపిణీ

**అచ్చంపేట రూరల్ :** నాగర్ కర్నూల్ జిల్లా, ప్రభుత్వ డిగ్రీ కళాశాల అమ్రాబాద్ యందు బీఏ హెచ్‌పీ రెండవ సంవత్సరం చదువుతున్న రాజేష్ రాథోడ్ అనే విద్యార్థి ఇటీవల సౌత్‌జోన్ నుండి క్రికెట్ టోర్నమెంట్ ఆడటానికి సెలెక్ట్ అయ్యాడు. కానీ అతని పేదరికం దృష్ట్యా క్రికెట్ ప్రాక్టీస్ చేయడానికి కావలసిన సామాగ్రి లేకపోవడంతో ఆ విద్యార్థి కళాశాలలో గల అధ్యాపకులతో తను సౌత్‌జోన్ క్రికెట్‌కు సెలెక్ట్ అయినట్టుగా తెలపగా కళాశాల ప్రిన్సిపల్ యం.మదన్మోహన్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందితో చర్చించి అందరూ కలిసి విద్యార్థిని ప్రోత్సహిస్తూ క్రికెట్ కిట్టు బహుకరించారు. వీరందరికీ విద్యార్థి రాజేష్ రాథోడ్ కృతజ్ఞతలు తెలుపుతూ సౌత్‌జోన్ నుండి క్రికెట్‌లో ప్రతిభ కనబరిచి మన కళాశాలకు మంచి పేరు తీసుకొస్తానని తెలిపాడు

## ఐలమ్మ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ

**ఉప్పునుంతల :** మండల కేంద్రంలో పోచమ్మ చౌరస్తాలో బుధవారం చాకలి ఐలమ్మ విగ్రహ ఏర్పాటుకు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కట్ట అనంత రెడ్డి భూమిపూజ చేశారు. కార్యక్రమంలో రజక సంఘము నాయకులు కృష్ణయ్య, తిరుపతయ్య, జంగయ్య, నాగయ్య, జంగయ్య, జంగయ్య, శివ, ఇంచార్జి శేఖర్ గౌడ్ పాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయునికి సన్మానం

**ఉప్పునుంతల :** ఇటీవల జరిగిన బదిలీలలో మండల కేంద్రం లో బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు గజిటెడ్ ప్రధానోపాధ్యా యులుగా వచ్చిన జిల్లా గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం అధ్య క్షులు జె.శ్రీనివాస్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డికి పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు శాలువా పూలమాలతో సత్కరించి స్వాగతం పలికారు. అదేవిధంగా పదోన్నతి పొందే స్థానిక స్కూల్ అసిస్టెంట్లు హనుమంతురెడ్డి, లక్ష్మారావు హిందీ ఉపాధ్యాయులు ప్రత్యేకంగా సన్మానించారు. కార్యక్రమంలో హిందీ భాషోపాధ్యాయ జిల్లా నాయకులు మహమ్మద్, బురాన్, రుప్లా నాయక్, శ్రీనివాసులు, బసవయ్య, పాఠశాల ఉపాధ్యాయులు శ్యాంసుందర్ గౌడ్, సత్యనారాయణ, అనురాధ, నాగేశ్వరరావు, శ్రీనివాసమూర్తి పాల్గొన్నారు.

## అంగన్వాడీలకు మద్దతుగా అసెంబ్లీ ముట్టడి

**అచ్చంపేట రూరల్ :** అంగన్వాడి టీచర్ల సమస్యలు పరిష్కరించకపోతే




రానున్న రోజుల్లో అంగన్వాడి టీచర్లతో కలిసి భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐగా అసెంబ్లీ ముట్టడికి కూడా సిద్ధమవుతామని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎండి.సయ్యద్ అన్నారు. బుధవారం అచ్చంపేట పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో గత పది రోజులుగా తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం అంగన్వాడీ ఉద్యోగస్తులు చేపట్టిన నిరసన దీక్షకు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎండి సయ్యద్ హాజరై మద్దతు తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడీ ఉద్యోగస్తులు, ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పిల్లలకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చెయ్యాలి

**కందనూలు :** జిల్లాలోని అంగ న్వాడి సెంటర్‌లోని బాగా నడుస్తున్నాయని అంగన్వాడీ టీచర్లు, ఆయాలు సమ్మె చేస్తున్న కలెక్టర్ సహకారంతో సంబంధించిన శాఖ వారి ప్రోత్సాహంతో పిల్లలకి, బాలింతలకు, గర్భిణీలకు ఎటువంటి ఇబ్బందులు చూస్తున్నామని జిల్లా



శిశు సంక్షేమ శాఖ అధికారి వెంకటలక్ష్మి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో అంగన్వాడి సెంటర్ 1131 ఉన్నాయని, దాదాపు అన్ని సెంటర్లు నడుస్తున్నాయని, పాఠశాల ఆవరణలో ఉన్న అంగన్వాడి సెంటర్ మిడ్ డే మిల్స్ సహకారంతో పిల్లలకు భోజనం వసతి కల్పిస్తున్నామన్నారు. స్వచ్ఛంద సంస్థలు అచ్చంపేట, కోనేరు, ఆర్‌డీటీ వారి సహకారంతో పిల్లలకు, గర్భిణీలకు ఎటు వంటి ఆటంకం లేకుండా భోజన వసతులు కల్పిస్తూ పోషకహారం అందిస్తు న్నామన్నారు. ప్రభుత్వానికి వచ్చే అన్ని సౌకర్యాలు వాళ్లకు అందిస్తున్నామన్నారు. బుధవారం నాగర్‌కర్నూల్ నియోజకవర్గం తాడూరు మండలం ఇంద్రకల్ గ్రామంలోని అంగన్వాడి సెంటర్‌ను 1 తనిఖీ చేసి గర్భిణీలతోని పోషకాహారం గురించి అడిగి తెలుసుకు న్నారు. అక్కడున్న అధికారులకు చక్కగా అంది యాలని, ఎటువంటి ఇబ్బందులు కలగొని ఆదేశించారు. పిల్లలకు పోషకాహారం అందియాలని మీరు ఏమైనా అందింస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో సీడీపీఓ సంగీత, సూపర్వైజర్ వనిజ, అంగన్వాడి టీచర్స్ సుజాత, గర్భిణీలు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**కల్వకుర్తి :** కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని వాసవినగర్ కాలానికి చెందిన శంకరాచారి అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ సత్యం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. భౌతిక కాయంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన అంత్యక్రియల నిమిత్తం కుటుంబ సభ్యులకు పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఆయన వెంట మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీశైలం, సింగల్ విండో చైర్మన్ జనార్ధన్ రెడ్డి ఉన్నారు.

## 11వ పీఆర్సీ ప్రకారం రూ.19వేల వేతనం ఇవ్వాలి



**కొల్లాపూర్ :** 11వ పీఆర్సీ ప్రకారం రూ.19వేల వేతనం ఇవ్వాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు డి.ఈశ్వర్ బుధవారం పెంట్లవెల్లి మండల కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికులతో కలిసి ఎంపీడీవో కార్యాలయంలో వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎంపీఓ భరత్‌కు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన 11వ పీఆర్సీ ప్రకారం రూ.19వేలు ఇవ్వాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మికులకు కష్టానికి తగ్గ ఫలితం ఇవ్వడం లేదని కనీస వేతనాలు చట్టం ప్రకారం రూ.26వేలు ఇవ్వాలని ఉన్నా పీఆర్సీ 11వ పీఆర్సీ ప్రకారం రూ.19వేలు ఇవ్వాలన్నారు. ప్రమాద బీమా సౌకర్యం కల్పించి గ్రామపంచాయతీ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించి వారికి ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికులు ఎస్సీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన వారు ఉన్నారని, వీరికి ప్రభుత్వం న్యాయం చేసి వీరిని ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్లు యూనియన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాసులు, చిట్టెమ్మ, కృష్ణయ్య, శ్రీకృష్ణ, చాలమ్మ, ఈశ్వరమ్మ కాసిం, మామియా, లక్ష్మి, సాలమ్మ అమ్ములమ్మ, ఈశ్వరయ్య పాల్గొన్నారు.

# సఫాయి కర్మ చారీల ఆర్థికాభివృద్ధికి అధికారులు చర్యలు చేపట్టాలి

- జాతీయ సఫాయి కర్మ చారీ కమిషన్ వైస్ చైర్ పర్సన్ అంజన పన్వార్

**కందనూలు :** సఫాయి కర్మచారీలు సామాజికంగా, ఆర్థికంగా అభివద్ధి చెందేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ పథకాలు, కార్యక్రమాలను అధికారులు సమన్వయంతో వారి సంక్షేమానికి కృషి చేయాలని జాతీయ సఫాయి కర్మచారి కమిషన్ వైస్ చైర్ పర్సన్ అంజన పన్వార్ కోరారు. బుధవారం నాగర్‌కర్నూలు పట్టణంలోని తిరుమల ఫంక్షన్ హాల్‌లో వివిధ శాఖల జిల్లా అదికారులు, సఫాయి కర్మాచార్యులు, కాంట్రాక్టర్లతో కలిసి ఆమె సమీక్షించారు. మున్సిపాలిటీలు, నగరపంచాయతీలు, గ్రామ పంచాయతీల స్థాయిలో పారిశుధ్య కార్మికుల సంక్షేమానికి అమలు చేస్తున్న కార్యక్రమాలు, పథకాల పురోగతిని కార్మికులతో అడిగి తెలుసుకున్నారు. సాంఘిక సంక్షేమం, పంచాయతీరాజ్, మున్సిపల్, వైద్య ఆరోగ్యం, బ్యాంకింగ్, విద్య, కార్మిక, పోలీస్ తదితర శాఖల అధికారులతో చర్చించారు. అసమానతలు లేకుండా సఫాయి కార్మికులు అన్ని విధాలా ఎదిగేందుకు వారి సామాజిక, ఆర్థిక పరిస్థితులను మెరుగు పరచడంతో పాటు జీవన ప్రమాణాలు పెంచేందుకు సమష్టిగా కృషి చేయాలన్నారు. దేశానికి, సమాజానికి పారిశుధ్య కార్మికులు అందిస్తున్న సేవలను గుర్తించి వారికి సుస్థిర ఉపాధి, ఆరోగ్య భద్రత కల్పనకు చర్యలు చేపట్టాలన్నారు. రుణ సదుపాయాలతో పాటు పనిచేసే చోట భద్రత కల్పించేలా ఆధునిక పరిజ్ఞానంతో కూడిన పనిముట్లు, రక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. సఫాయి కర్మ చారీల సంక్షేమానికి ప్రభుత్వాలు కృషి చేయాల్సిన అవసరం ఉందని ఆమె అన్నారు. ముఖ్యంగా యంత్రాల సహాయంతో కాకుండా చేతులతో పారిశుధ్య



కార్యక్రమాలను నిర్వహించే వారికి ఎక్కువ కష్టాలు ఉంటాయని, అందువల్ల వీరి కష్టాలను తీర్చేందుకు ప్రభుత్వం సఫాయి కర్మ చారీల చట్టాన్ని తీసుకొచ్చిందని, ఇందులో కాంట్రాక్టు పనివారికి ఇంకా అనేక సమస్యలు ఉంటాయన్నారు. వారి కష్టాలను తెలుసుకొని పరిష్కరించేందుకు దేశవ్యాప్తంగా జిల్లాలలో పర్యటిస్తున్నట్లు ఆమె వెల్లడించారు. ఎవరైనా సపాయి కర్మచారీలను వేధిస్తే వారిపై చట్టపరమైన చర్య తీసుకుంటామని, అంతేకాక ఎవరైనా సఫాయి కర్మచారిలను కాంట్రాక్టర్లు వేధిస్తే వారిని బ్లాక్ లిస్టులో పెడతామని ఆమె హెచ్చరించారు. చట్టంలోని నిబంధనల ప్రకారం సఫాయి కర్మ చారిలకు నెలసరి ఇవ్వాల్సిన వేతనంతో పాటు పీఎఫ్, ఈఎస్ఐ గుర్తింపు కార్డులు వంటివి ఇవ్వాలని ఆదేశించారు. అంతేకాక ప్రత్యేకించి సఫాయి కార్మికులకు ప్రభుత్వం చేస్తున్న పిఎఫ్, ఈఎస్ఐ, ఇన్సూరెన్స్ వంటి వాటిపై అవగాహన కలిగే విధంగా జిల్లా వ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీలలో అవగాహన శిబిరాలను ఏర్పాటు చేయాలని ఆమె ఆదేశించారు. చట్టప్రకారం సఫాయి కర్మ చారిలకు సౌకర్యాలు కల్పించకపోతే సుప్రీంకోర్టు ఆదేశాలను ఉల్లంఘించినట్లు అవుతుందని ఆమె తెలిపారు. సఫాయి కర్మచారీలుగా పనిచేస్తున్న ఎస్సీ, ఎస్టీలపై ఏవైనా వేధింపులు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని ఆమె కోరారు. అదేవిధంగా మున్సిపాలిటీలో ఖాళీ స్థలాలు ఉంటే ప్రత్యేకంగా వారికోసం డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించాలని, స్థల సమస్య ఉంటే అపార్ట్మెంట్లైన కట్టించాలని సూచించారు. ప్రతి మున్సిపాలిటీల్లో మహిళా కార్మికులు దుస్తులు మార్చుకోవడానికి ప్రత్యేక గదిని ఏర్పాటు చేయాలన్నారు. కార్మికులందరికీ తప్పనిసరిగా ప్రతి మూడు మాసాలకోసారి హెల్త్ క్యాంపులు నిర్వహించి పూర్తి బాడీ చెకప్ చేయాలని ఆమె ఆదేశించారు. ఈ సందర్భంగా ఆమె సఫాయి కార్మికులతో మాట్లాడుతూ మీకు ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. సఫాయి కార్మికుల పిల్లల చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. ఆమె కార్మికులను ఒక్కొక్కరిని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అంతేగాక సఫాయి కార్మిక సంఘాల లీడర్లను, అసోసియేషన్ ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. వైద్య ఆరోగ్య శాఖ అధికారి, విద్యాశాఖ అధికారి హాజరు కాకపోవడంపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమావేశానికి హాజరుకాని శాఖల అధికారుల జాబితాని ఇవ్వాలని ఆదేశించారు. అంతకుముందు ఆమె అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. సమావేశంలో ఈడీ రామ్‌లాల్, నాగర్‌కర్నూల్ డీఎస్పీ మోహన్ కుమార్, బీసీ వెల్ఫేర్ అధికారి శ్రీధర్ జీ, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి కమలాకర్ రెడ్డి, మైనార్టీ వెల్ఫేర్ అధికారిని రమాదేవి, లేబర్ అధికారి మహమ్మద్ షఫీ, మిషన్ భగీరథ ఈఈ శ్రీధర్ రావు, నాగర్‌కర్నూల్, కల్వకుర్తి, కొల్లాపూర్, అచ్చంపేట మున్సిపల్ కమిషనర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు సఫాయి కార్మికులు పాల్గొన్నారు.

# 'అంగన్వాడీలకు కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలి'

**బల్మూరు :** అంగన్వాడి టీచర్లు, హెల్పర్లకు కనీస వేతన చట్టం అమలు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎల్.దేశ్యానాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో బల్మూరు ప్రాజెక్టు అంగన్వాడి టీచర్ల హెల్పర్ల సమ్మెకు మద్దతుగా పాల్గొని ఆయన మాట్లాడారు. పది రోజులుగా సమ్మె కొనసాగిస్తూ అంగన్వాడీలు ఎంతో ఇబ్బందులకు గురవుతున్నారని ప్రభుత్వం వెంటనే స్పందించవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రస్తుతం గ్రామాలలో అంగన్వాడి కేంద్రాలు సక్రమంగా కొనసాగాక పౌష్టికాహారం అందక గ్రామ గ్రామీణ గర్భిణీలు, బాలింతలు, ప్రీ స్కూల్ పిల్లలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. సమ్మె కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు, హెల్పర్లు మంజుల, శాంతమ్మ, సృజన, భారతి, లీలావతి, జయప్రద, భాగ్య, సునిత, పుష్పలత, ఇందిరమ్మ, పోచమ్మ, పార్వతమ్మ, సుగుణ, పద్మ, బాలమణి, కృష్ణమ్మ మాణిక్య, అనిత, ఝాన్సీ పాల్గొన్నారు.




**అచ్చంపేట రూరల్ :** తమ న్యాయమైన డిమాండ్లను తీర్చాలంటూ గత పది రోజులుగా అచ్చంపేట పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో నిరసన దీక్షలో పాల్గొన్న అంగన్వాడీ ఉద్యోగస్తులు బుధవారం మోకాల మీద కూర్చొని వినూత్న నిరసన చేశారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎల్.దేస్య నాయక్, సీఐటీయూ జిల్లా సహకారదర్శి ఎస్.మల్లేష్, ఎస్ఎఫ్ఐ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు సయ్యద్ మద్దతు తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడి ఉద్యోగస్తుల జిల్లా అధ్యక్షురాలు పార్వతమ్మ, శాంతమ్మ, భారతి, చంద్రకళ, హైమావతి, సంధ్య, సుగుణ, రాణి, పద్మ, వెంకటమ్మ పాల్గొన్నారు.

**కల్వకుర్తి :** సమస్యలు పరిష్కరించాలని అంగన్వాడీ ఉద్యోగులు చేపట్టిన సమ్మె రోజు రోజుకు మరింత ఉధృతం అవుతుంది. కల్వకుర్తి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో బుధవారం పదవ రోజు సందర్భంగా అంగన్వాడీ ఉద్యోగులు రాస్తారోకో చేశారు. వారికి సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారం అయ్యేవరకు పోరాటం కొనసాగుతుందని అన్నారు. దాదాపు గంట పాటు రాస్తారోకో చేపట్టడంతో ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయాయి.

**కోడేరు :** అంగన్వాడి ఉద్యోగులకు సరైన న్యాయం చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. అదేవిధంగా రైతు సంఘం జిల్లా నాయకులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు సి.బాల్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షుడు బాలపీరు, జిల్లా కమిటీ సభ్యులు రమేష్, శివశంకర్, మాలిక్, స్వామి, సత్యం, ఎస్ఎఫ్ఐ జిల్లా



ఉపాధ్యక్షుడు కార్తీక్ పాల్గొన్నారు.

**వెల్దండ :** తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టిన రాష్ట్రవ్యాప్త నిరవధిక సమ్మె 10వ రోజు మండల అంగన్వాడి ఉద్యోగులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి వినతి పత్రం అందజేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం ఎదుట ధర్నా చేసి నిరసన తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు మాసమ్మ, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, రాము లమ్మ, లక్ష్మీస్వప్న, వరూధిని విజయలక్ష్మి, మెరలిన్ అలివేల బాలమ్మసత్యమ్మ కొమరమ్మ పద్మ పాల్గొన్నారు.

**తెలకపల్లి :** రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని, కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని అంగన్వాడీ ఉద్యోగుల సంఘం జిల్లా నాయకురాలు జహీరా బేగం అన్నారు. బుధవారం అంగన్వాడి ఉద్యోగులు చేపట్టిన నిరసన సమ్మె పదో రోజుకు చేరుకుంది. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు గోపాసు లక్ష్మణ్, నాగర్‌కర్నూల్ ప్రాజెక్టు ప్రధాన కార్యదర్శి డి.చంద్రకళ, ప్రభావతమ్మ అక్బర్, జ్యోతి, శిరీష, సుకన్య, జహీరాబాద్, విద్యావతి, అలివేలుమంగా, సుగుణ పాల్గొన్నారు

# ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించకపోతే 25 నుంచి నిరవధిక సమ్మె

**కందనూలు :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వైద్య రంగంలో దాదాపుగా 18 ఏండ్ల నుంచి పనిచేస్తున్న 28వేల మంది ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం రూ.18 వేలు చెల్లించాలని ఉద్యోగ భద్రత కల్పించాలని పెండింగ్‌లో ఉన్న కరోనా రిస్క్ అలవెన్స్ చెల్లించాలని రిటైర్మెంట్ బెనిఫిట్ ఐదు లక్షలు చెల్లించాలని హెల్త్ కార్డులు ఇవ్వాలని సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఆశ వర్కర్ల పోరాటంలో భాగంగా జిల్లా కేంద్రంలోని మండల తహసిల్దార్‌కు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఆశ వర్కర్లు చాలీచాలని వేతనంతో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ ప్రభుత్వం నిర్వహించే అన్ని ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొంటూ ప్రజల యొక్క ఆరోగ్య సంక్షేమ కోసం పాటుపడుతున్న ఆశలకు పనిచేస్తేనే వేతనం అనే విధంగా అధికారుల దయాదక్షిణ్యాలపై ఆధారపడి విధి నిర్వహణ కొనసాగిస్తున్నారన్నారు. ప్రభుత్వ నిర్ణయించిన అనేక ట్రైనింగ్‌లు పొంది రిజిస్టర్స్ రాయడం సర్వేలు చేయడం ఆన్లైన్ పని చేయడం టీబీ, షుగర్, థైరాయిడ్, పోలియో, బాలింతల యోగక్షేమాలు నిత్యం పర్యవేక్షణ చేస్తున్న ఆశలకు ఫిక్స్‌డు వేతనం చెల్లించడంలో అధికారులు ప్రభుత్వం ఘోరంగా విఫలం అయ్యారన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఆశ వర్కర్ల సేవలు గుర్తించి పెరుగుతున్న ధరలకు అనుకూలంగా ఆశాలకు ఫిక్స్‌డు వేతనం రూ.18వేలు చెల్లించాలని ఆశలకు పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని హెల్త్ కార్డులు ఇవ్వాలని ప్రమాద బీమా ఐదు లక్షలు ఇవ్వాలని రిటర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు చెల్లించాలని ఏఎన్ఎం, జీఎన్ఎం పోస్టుల్లో



ఆశాలకు ప్రమోషన్ సౌకర్యం కలిగించాలని వెయిటేజ్ మార్కులు నిర్ణయించాలని మట్టి ఖర్చులకు రూ.50వేలు చెల్లించాలని పారితోషకం లేని పనులు ఆశాలతో చేయించకూడదని టీబీ, స్కూట మీ డబ్బాలను ఆశాలతో మోపించే పనిని రద్దు చేయాలని టీబీ లెప్రసీ కంటి వెలుగు తదితర పెండింగ్ బిల్లును చెల్లించాలని లెప్రసీ సర్వేలో వస్తున్న ఇబ్బందులను పరిష్కరించాలని 2021 జులై నుండి డిసెంబర్ వరకు ఆరు నెలల పీఆర్సీ ఏరియర్స్ వెంటనే చెల్లించాలని 32 రకాల రిజిస్టర్లు ప్రభుత్వం ముద్రించి ఇవ్వాలని ఆశాలకు ప్రసూతి సెలవులు పైన సర్క్యులర్ ఇవ్వాలని తదితర డిమాండ్లు పరిష్కరించాలని లేదంటే ఈనెల 25 నుంచి నిరవధిక సమ్మెకు పూనుకుంటామని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు చంద్రకళ, సువర్ణ, లక్ష్మి, జయశ్రీ, అమీనా, శివమ్మ, నాగలక్ష్మి, అలివేల, కృష్ణవేణి, వసంత, భాగ్యమ్మ వెంకటమ్మ పాల్గొన్నారు.

## 'కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి'

**కోడేరు :** కేంద్ర ప్రభుత్వం రైతు సంఘాలకు రాతపూర్వకంగా రాసిచ్చిన హామీలను నెరవేర్చాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎం.శ్రీనివాసులు డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా సమా వేశం సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు వ్యతిరేక రైతు చట్టాలను కేంద్ర ప్రభుత్వం ఉపసంహ రించుకున్న సందర్భంలో సంయుక్త కిసాన్ మోర్చా నాయకులకు రాతపూర్వకంగా బీజేపీ ప్రభుత్వం రాసిచ్చిన హామీలు దేశవ్యాప్తంగా రైతు రుణాలు మాఫీ చేయాలని కనీస మద్దతు ధరలు నిర్ణయించి పార్లమెంట్లో చట్టం చేయాలన్నారు. లక్కింపూరి కేరి సంఘటనకు బాధ్యులైన కేంద్ర సహాయ మంత్రిని బర్తరఫ్ చేయాలని ఢిల్లీ చుట్టుపక్కల రైతులపై పెట్టిన క్రిమినల్ కేసుల్ని ఎత్తివేయాలని రైతు చట్టాలకు వ్యతిరేకంగా పోరాటం చేసిన సందర్భం లో చనిపోయిన రైతు కుటుంబాలను ఆదుకుంటామని హామీ ఇచ్చి నేటికీ రెండేండ్లు గడుస్తున్న వాటిని అమలు చేయకుండా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని ఆయన దుయ్యబట్టారు దేశ వ్యాప్తంగా మద్దతు ధరల చట్టం లేకపోవడం వలన లక్షల కోట్ల రూపాయలు రైతాంగము నష్టపోతున్నారని విమర్శించారు. అదేవిధంగా సొసైటీ బ్యాంకులలో రైతుల కొత్త రుణాలు తీసుకోవాలంటే 20శాతం డిపాజిట్ చేయాలని నిబంధన పెట్టారు, దీనివల్ల రైతులు కొత్త రుణాలు తీసుకోలేకపోతు న్నారు. స్వామినాథన్ కమిటీ సిఫార్సుల ప్రకారంగా సీటు ప్లస్ 50శాతం మద్దతు ధరలు నిర్ణయించినప్పుడే దేశంలోని రైతు ఆత్మహత్యలు ఆగిపోతాయన్నారు. రాబోయే భవిష్యత్తులో (ఎస్‌కేఎం) సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా అన్ని రైతు సంఘాలను కలుపుకొని రైతాంగ సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి వలన రైతాంగం ఇబ్బందులు గురవుతున్నారని ధరణిలోని అన్ని రకాల లోపాలను సరిచేసి ఆప్షన్స్ ఇవ్వాలని సూచించారు. 2018లో బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల హామీల భాగంగా లక్ష రుణమాఫీ అందరికీ అమలు చేయాలని కొత్త రుణాలు ఇప్పించాలని ఆయన డిమాండ్ చేశారు ఇటీవల వర్షాల వలన జిల్లాలో పత్తి వేసిన రైతులు ఎర్ర తెగులు సోకి నష్టపోయే పరిస్థితి ఉన్నందున శాస్త్రవేత్తలు రైతాంగానికి తగు సూచనలు చేయాలని ఆయన కోరారు. రాబోయే భవిష్యత్తులో జిల్లాలో ఎస్‌కేయం నిర్మాణం చేసుకొని ఐక్య పోరాటాలు చేస్తామని ఆయన సూచించారు. కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు సి.బాల్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బాలపీర్, జిల్లా కమిటీ సభ్యులు రమేష్, మాలిక్, శివశంకర్, సత్యం, స్వామి పాల్గొన్నారు.

# సమాన పనికి సమాన వేతనాన్ని వర్తింపజేయాలి

**అచంపేట్ రూరల్ :** యూజీసీ 2019 నిబంధనల ప్రకారం డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్న అతిథి అధ్యాపకులకు సమాన పనికి సమాన వేతనాన్ని వర్తింపజేయాలని అమ్రాబాద్ ప్రభుత్వ డిగ్రీకళాశాల అతిథి అధ్యాపకులు అన్నారు. బుధవారం సంబంధిత కళాశాల ప్రిన్సిపాల్‌కు మెమోరాండం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా తమకు కేటాయించబడిన పోస్టులలో భోధనా సమయాన్ని గంటలవారిగా అతిథి అధ్యాపకులుగా విధులు నిర్వహిస్తూ వస్తున్నప్పటికీ సంవత్సరానికి కనీసం 5నెలల వేతనం కూడా రావడం లేదని, అయినా 12నెలలుగా కళాశాల అభివృద్ధికి పాటుపడుతూ పనిచేస్తూ వస్తున్నామని తెలిపారు. తెలంగాణ ఉన్నత విద్యాశాఖ కమీషనర్, మంత్రులు, ఎమ్మెల్యేల దృష్టికి మా సమస్యలను



తీసుకువచ్చినా పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు బుధవారం నల్ల బ్యాడ్జీలతో విధులకు హాజరవ్వాలని నిర్ణయించినందున గురువారం అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇవ్వడం, తదనంతరం ఉన్నత విద్యాశాఖ కార్యాలయం ముట్టడికి పిలుపునిచ్చారన్నారు. ఇకనైన ప్రభుత్వం అతిథి అధ్యాపకులకు సమాన పనికి సమాన వేతనం ఇస్తూ, 12 నెలల కన్సాలిడేషన్ డిస్ట్రబ్ అయిన వారికి అలోకేషన్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అతిథి అధ్యాపకులు పి.శంకరయ్య, బి.రమేష్, కే.రేవతి, జి.ఆంజనేయులు, ఏ.సుష్మ, ఎస్.మల్లయ్య పాల్గొన్నారు.

**బల్మూరు :** మండలంలోని శ్రీ ఉమా మహేశ్వరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్న అతిథి అధ్యాపకులు బుధవారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. యూజీసీ 2019 నిబంధనల ప్రకారం డిగ్రీ కళాశాలలో పని చేస్తున్న గెస్ట్ ఫ్యాకల్టీ వారికి సమాన పనికి సమాన వేతనం వర్తింపచేయాలని ఉన్నప్పటికీ ప్రభుత్వం అమలు చేయడం లేదన్నారు. గత 12నెలల కన్సాలిడేటెడ్ వేతనం రీఎలాగేషన్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తమ సమస్యలు పరిష్కరించనిచో గెస్ట్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నేడు నల్ల బ్యాడ్జీలు ధరించి, అంబేద్కర్ విగ్రహాలకు వినతి పత్రాలు ఇవ్వడంతో పాటు ఉన్నత విద్యాశాఖ కార్యాలయం ముట్టడి చేయనున్నట్లు తెలిపారు. నిరసన తెలిపిన అతిథి అధ్యాపకులలో కృష్ణ, గోపాల్, మల్లయ్య, గాయత్రి, గోపాల్, వెంకటస్వామి, ముంతాజ్ బేగం, కృష్ణ కుమార్ ఉన్నారు.

## వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టలి

**వంగూరు :** కేంద్ర ప్రభుత్వం అత్యవసరంగా జరుపుతున్న 5రోజుల ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల లోనే ఎస్సీ వర్గీకరణకు చట్టబద్దత కల్పించి బిల్లు ఆమోదింప చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు చింతకుంట్ల నిరంజన్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలను బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు అంకూరి ఆంజనేయులు, అన్నారం గ్రామ సర్పంచ్ గౌరమ్మ లక్ష్మణ్, మండల ఉపాధ్యక్షులు ఆర్యపల్లి భగవంతు, చింతకుంట్ల కురుమయ్య, మండల ప్రధాన కార్యదర్శి జంతుక బాలస్వామి, ఉమ్మపూర్ గ్రామ అధ్యక్షులు ఆర్యపల్లి భగవంతు, మండల కోశాధికారి ఆర్యపల్లి మల్లేష్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గూటికి మాజీ సర్పంచ్



**ఉప్పునుంతల :** మండలం పూర్యా తండా గ్రామపంచాయతీ, కృష్ణావరం గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు 80మంది బుధవారం బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి పార్టీ కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించారు. గ్రామాలలో అభివృద్ధి ఏ మాత్రం జరగడం లేదని, పేరుకే తాండలను గూడలను గ్రామపంచాయతీలుగా ప్రకటించారు. కానీ వాటి అభివృద్ధికి నిధులు కేటాయించలేదన్నారు. స్థానిక ఎమ్మెల్యే గ్రామాల అభివృద్ధిపై దృష్టి పెట్టకపోవడం వారి పార్టీ విధివిధానాలు నచ్చకపోవడం పార్టీని వీడుతునట్టు వారు తెలిపారు. కాబట్టి తండాలో గూడాలు అభివృద్ధి చెందాలంటే స్థానిక నాయకుడు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణతో కాంగ్రెస్‌తోనే సాధ్యమని భావించిన నాయకులు ఆయా గ్రామలలో మాజీ ఎమ్మెల్యే వంశీకృష్ణ, మండల అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. చేరినా వారిలో తండా సీనియర్ నాయకులు చందు నాయక్, పెనిమిల్ల మాజీ సర్పంచి నేనవత్ బమని, సీనియర్ నాయకులు, దేవులి, లక్ష్మన్, తిరుపతి, బిచ్చి, రమేష్, రాజన్, పూర్యా నాయకు తండా 2,3,4 వార్డ్ మెంబర్లు యండి.ఖాసీం, నేనవత్ పుర్యా నాయక్, యండి.అజ్మీర్, బిబాలి, శ్రీను, యండి.రంజాన్, బి.వెంకట్ రెడ్డి, కె.జైపాల్ రెడ్డి, యండి.బురాన్, అఖిల్, కృష్ణయ్య, రవి, బక్కయ్య పార్టీలో చేరారు. చేరికలతో పూర్యా నాయక్ తండా గ్రామ సర్పంచ్‌తో పాటు 4వార్డు మెంబర్లు, కార్యకర్తలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో పెనిమిల్ల గ్రామ అధ్యక్షుడు సత్యనారాయణ, మాజి ఎంపీటీసీ వీరయ్య, మండల యువజన కాంగ్రెస్ ఇంఛార్జి శేఖర్ గౌడ్, వార్డ్ మెంబర్ నాగరాజు, మైనార్టీ సెల్ అధ్యక్షుడు సజ్జు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు రాందాస్, రమేష్, విష్ణు వర్ధన్‌రెడ్డి, పుల్లయ్య ముత్యాలు, వెంకయ్య, చందు, దశరథ్, జైపాల్, భూపాల్ పాల్గొన్నారు.

## అభివృద్ధి పథంలో గద్వాల

- ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



జోగులాంబగద్వాల : జిల్లా కేంద్రంలో నల్లకుంట కాలనీ లో నూతన ఆడిటోరియం నిర్మాణం పనులను బుధవారం ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పరిశీ లించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వాలు నిర్ల క్ష్యం కారణంగా గద్వాల నియోజకవర్గంలో ఏ రంగంలో కూడా ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ , మంత్రి కేటీఆర్, హరీశ్ రావుల సహాయ సహకారంతో గద్వాల నియోజకవర్గంలో , గద్వాల పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. అన్ని రంగాలలో కూడా పలు అభివృద్ధి పరుగులు తీస్తున్నదని పేర్కొన్నారు. ఆడిటోరియం నిర్మాణం పనులు త్వర గా పూర్తి చేసి ప్రజలకు, ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని వసతులతో ఏర్పాటు చేసి త్వరగా ప్రజలకు అందుబాటులో తీసుకొని రావాలని సంబం ధిత కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బీ.ఎస్ కేశవ్, కౌన్సిలర్లు మురళి, నాగిరెడ్డి, నరహరి శ్రీనివాసులు, నరహరి గౌడ్,బీఆర్ఎస్ నాయకులు సుధాకర్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలే బిడ్డకు శ్రేష్ఠం : సూపర్‌వైజర్




గట్టు : శిశువుకు తల్లిపాలే శ్రేష్ఠం అని సూపర్వైజర్ వాసంతి సూచించారు. బుధవారం మండలంలోని బలిగెర గ్రామంలో పోషణ మాసం సంబురాలు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సూపర్వైజర్ వాసంతి మాట్లాడుతూ రక్త హీనత నివారణ ,గర్భిణులు, బాలింతలు, పిల్లలకు తీసుకొనే ఆహారంపై చిరుధాన్యాలు ప్రాముఖ్యతను వివరించారు. అంతే కాకుండా బాలింతలు పిల్లలకు కనీసం రెండు సంవత్సరాలు పైగా తల్లిపాలు పట్టిస్తే.. పిల్లల ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఆడపిల్లలకు కూడా 18 సంవత్సరాలు నిండిన తర్వాత పెళ్లిళ్లు చేస్తే పుట్టబోయే పిల్లలు కూడా ఆరోగ్యంతో ఉంటారని పేర్కొన్నారు.గర్భిణులు ప్రతిరోజు కోడిగుడ్లు, పండ్లు , పౌష్టికాహారం తీసుకుంటే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు శోభ , కవిత , సుజాత , జయలక్ష్మి , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్‌ను 300 యూనిట్లకు పెంచాలి




గట్టు : ఉచిత విద్యుత్ 101 యూనిట్ల నుంచి 300 యూనిట్లకు పెంచాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు డిమాండ్ చేశారు. బుధవారం గట్టు మండల కమిటీ ఆధ్వర్యంలో విద్యుత్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు మారన్న మాట్లాడుతూ కేరళ, ఢిల్లీ , తమిళనాడు రాష్ట్రలు దళితులకు 300యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నారని, తెలంగాణ రాష్ట్రంలో కూడా 101 యూనిట్ల ఉచిత విద్యుత్ ను 300 యూనిట్లకు పెంచాలని కోరారు . ఉచిత విద్యుత్ కోసం రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన 342 జీవోను విద్యుత్ అధికారులు అమలు చేయకపోవడంతో 101 యూనిట్ల ఉచిత విద్యుత్ దళిత కుటుంబాలకు అందడం లేదని విమర్శించారు.పెండింగ్లో ఉన్న విద్యుత్ బాకాయిలు మాఫీ చేయాలని మీటర్లు లేని వారికి ఉచితంగా మీటర్లు అందించాలని కోరారు. దళిత కాలనీలకు , వీధి స్తంభాలు, లైట్లు లేక అంధకారంలో దళితులు జీవిస్తున్నారని, సర్వే సందర్భంగా గుర్తించిన విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని కోరారు. లేనిచో జిల్లా విద్యుత్ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మారెన్న, మండల అధ్యక్షుడు ఆంజనేయులు, కార్యదర్శి కర్రెప్ప , నాయకులు బద్రి, బాజరన్న తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ రాజీనామా చేయాలి

- మేధావుల ఫోరం జిల్లా కన్వీనర్ వేణుగోపాల్ రెడ్డి

జోగులాంబ గద్వాల : తనను గెలిపిస్తే ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తానని జోగు లాంబ అమ్మవారి సాక్షిగా చెప్పి గెలిచి ఆరునెలలు అయినా జోగులాంబ జిల్లా లోకి అడుగు పెట్టని బీజేపీ ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి వెంటనే రాజీనామా చేయాలని మేధావుల ఫోరం జిల్లా కన్వీనర్ వేణుగోపాల్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. జోగులాంబ అమ్మ వారు అంటే ఇష్టం అని నేటివరకు జిల్లా వాసుల సన్మానం అందుకోకపోడం చాలా అన్యాయం , ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడంలో విఫలమై కేవలం ప్రైవేట్ విద్యాసంస్థల వారి కోసం పని చేయడం జిల్లాలోని ఉద్యోగులను మోసం చేయడమేనని అన్నారు. కేంద్ర ప్రభుత్వ పెద్దలను ఒప్పించి నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయిస్తానని హామీ ఇచ్చినా నేటివరకు అతీగతీ లేదన్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలో ఎస్ఎస్ఏ ఉద్యోగులు 20 రోజుల నుంచి సమ్మె చేస్తున్నా ఒక్కరోజు కూడా వారి దీక్షా శిబిరాన్ని సందర్శించ లేదని వాపోయారు. నూతన డీఎస్సీలో ఎక్కువ పోస్టులు వచ్చేటట్లు కృషి చేయడంలో విఫలం అయ్యారని పేర్కొన్నారు. కేజీబీవీ వారిని రెగ్యులర్ చేయిస్తామని హామీ ఇచ్చి కనీసం టైంస్కేలు ఇప్పించాలని, కనీస కృషి చేయలేదని అన్నారు. వారి ఉద్యమానికి ఒక్కరోజు మద్దతు ఇవ్వలేదని, నెలలో రెండు రోజులు జిల్లా ఉపాధ్యాయ, ఉద్యోగులకు ఉంటానని చెప్పి జిల్లా ఉద్యోగుల ఫోన్‌లు కూడా లిఫ్ట్ చేయవు మా జిల్లా సహకారముతో గెలిచి నేడు మాకు అన్యాయం చేస్తారా త్వరలోనే మీకు బుద్ధి చెప్పే రోజులు వస్తాయని పేర్కొన్నారు.

## పాలాభిషేకం

గట్టు : మండలం కేంద్రంలో పార్లమెంటులో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కేటాయించినందుకు కృతజ్ఞతగా జాతీయ ఉప అధ్యక్షురాలు డీకే అరుణ ఆదేశానుసారం భారత ప్రధాని నరేంద్ర మోడీకి గట్టు మండల భారతీయ జనతా పార్టీ నాయకులు జి మధుసూదన్ రావు, గట్టు మండల మహిళా అధ్యక్షురాలు సంధ్య నర్సం గౌడ్ , కార్యకర్తల సమక్షంలో మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలోని గట్టు మండల బీజే వైఎం అధ్యక్షుడు బాస్కర్, ఓబీసీ మండల అధ్యక్షుడు రాజప్ప, రమేష్ , తిమ్మ ప్ప , బెల్లం నర్సింలు , వెంకట్రాములు , లక్ష్మన్న , మంజుల, భీమేష్ , కవిత , ఆంజనేయులు, పవన్ , హులిగమ్మ , తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.



## ఓటర్ల తుది జాబితాను పూర్తి చేయాలి : కలెక్టర్



జోగులాంబ గద్వాల : ఓటర్ల తుది జాబితాను పూర్తి చేయాలని కలెక్టర్ వల్లూరి క్రాంతి పేర్కొన్నారు. బుధవారం ఐ డీఓ సీలో ఏర్పాటు చేసిన ఎలక్షన్ సెల్‌ని పరిశీలించి మాట్లాడుతూ ఓటరు తుది జాబితాలో మార్పులు చేర్పులు ఉంటే ఫారం 6, 7 ,8 ద్వారా వాటిని పూర్తి చేయాలనీ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎ ఈఆర్ ఓ లాగిన్ నుంచి ఈఆర్ ఓ లాగిన్ వరకు ఫారం 6, 7 ,8 సంబంధించి పెండింగ్ లో ఉన్నవాటిని తర్వగా పూర్తి చేయాలని, మిగిలి ఉన్న ఫారంలన్నిటిని స్వయంగా కంప్యూటర్ లో పరిశీలించారు. క్లైయిమ్స్ , అబ్జెక్షన్‌ల పై వచ్చిన దరఖాస్తులన్నిటిని పూర్తి స్థాయిలో పరిశీలించి కంప్యూటర్ లో సకాలంలో సక్రమంగా నమోదు చేయాలని ఆదేశించారు. కలెక్టర్‌తో పాటు అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాస్ , నాయబ్ తహసీల్దార్ విజయ్ , ఎన్నికల విభాగం నరేష్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రుణ మాఫీ అందేలా చర్యలు చేపట్టాలి

- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

రైతుల సంక్షేమం దృష్ట్యా ప్రభుత్వం చేపట్టిన లక్ష రూపాయల లోపు రుణమాఫీ కార్యక్రమంలో భాగంగా అర్హులైన లబ్ధిదారులకు పథకం ఫలాలు అందేలా చర్యలు చేపట్టాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. బుధవారం హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో రుణమాఫీ, జి. ఓ. 58, 59, గృహలక్ష్మి, ఆసరా పెన్షన్, నివాస స్థలాల పట్టాల పంపిణీ, గ్రామపంచాయతీ కార్యాలయ భవన నిర్మాణం, తెలంగాణకు హరితహారం తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రుణమాఫీ పథకం అర్హులైన లబ్ధిదారులకు అందేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి కలెక్టర్ వల్లూరు క్రాంతి , జిల్లా అదనపు కలెక్టర్లు అపూర్వ్ చౌహాన్,, చీర్ల శ్రీనివాస్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో లక్ష రూపాయల లోపు రుణమాఫీ పథకం సంబంధించి నిధులు బ్యాంకులలో జమ చేయడం జరిగిందని, అర్హత గల రైతుల ఖాతాల వివరాలు అందించని వారి వివరాలు సేకరించి పోర్టల్ బ్యాంకుల వారీగా నమోదు చేసేందుకు చర్యలు చేపట్టడంతో పాటు వ్యవసాయ సాగుకు అవసరమైన ఎరువుల నిల్వలు అందుబాటులో ఉంచేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రభుత్వ భూములలో నివాసం ఏర్పాటు చేసుకున్న అర్హులైన వారి భూముల క్రమబద్ధీకరణకు ప్రభుత్వం జీ. ఓ. నం. 58, 59 ద్వారా అవకాశం కల్పించి 58 లబ్ధిదారులకు పట్టాలు అందించడం జరిగిందని, 59 క్రింద దరఖాస్తు చేసుకున్న వారికి నోటీసులు అందించడం జరిగిందని, జీ ఓ నిబంధనల మేరకు ప్రభుత్వ రుసుము చెల్లించిన వారి భూముల క్రమబద్ధీకరణకు చర్యలు తెలిపారు. ఇంటి నివాస స్థలం కలిగిన అర్హులైన వారికి ప్రభుత్వం గృహ లక్ష్మి పథకం కింద అందిస్తున్న ఆర్థిక సహాయం కొరకు దర ఖాస్తు చేసుకున్న వారి సంబంధిత వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. ఆసరా పెన్షన్ పొందుతూ మరణించిన పెన్షన్ దారు స్థానంలో



కుటుంబ సభ్యులలో అర్హులైన వారికి పెన్షన్ మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, జిల్లాలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములలో నివాస స్థలాలకు పట్టాలు అందించేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. జిల్లాలో అయిల్ ఫామ్ సాగు లక్ష్యాలను పూర్తి చేసి మరింత సాగు విస్తీర్ణం పెంచే విధంగా రైతులను ప్రోత్సహిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ హరితహారం పథకం కింద జిల్లాకు నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు సంబంధిత అధికారుల సమన్వయంతో చర్యలు చేపట్టడంతో పాటు సంపద వనాల క్రింద మొక్కలు నాటేందుకు ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందన్నారు. వీడియో కాన్ఫరెన్సులో వ్యవసాయ, ఉద్యానవన, గ్రామీణ అభివృద్ధి శాఖల అధి కారులు, వివిధ బ్యాంకుల అధికారులు, అధికారులు పాల్గొన్నారు.

## కలెక్టర్ కార్యాలయం ఎదుట అంగన్వాడీల ధర్నా

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీలకు కనీస వేతనం 26 వేల రూపాయలు..ఉద్యోగ భద్రత రిటర్మెంట్ బెనిఫిట్స్ సౌకర్యం ప్రమాద.ఆరోగ్య బీమా సౌకర్యం, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాటివిటీ చెల్లించాలని రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న నిరవధిక సమ్మెలో భాగంగా బుధవారం కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు మద్దతుగా జడ్పీ చైర్ పర్సన్ సరిత తిరుపతయ్య గారు హాజరై మాట్లాడుతూ అంగన్వాడి సేవలు గ్రామీణ పట్టణ ప్రాంతాలలో ప్రజలకు అందించడంలో అమోఘమని వారు సేవలు క్షేత్రస్థాయిలో ప్రజలకు పెద్ద ఎత్తున అందుతున్నాయని గర్భిణీ స్త్రీలు బాలింతలు చిన్నపిల్లలకు పౌష్టిక ఆహారం అందించడంలో కిశోర బాలికలకు గ్రామాల పట్టణాలలో ప్రజలకు సేవలు అందించడంలో వారి సేవలు మరువ లేనివని అలాంటి వారి సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదని తక్షణమే సమస్యలు పరిష్కారం కొరకు కృషి చేయాలని మీరు చేస్తున్న పోరాటానికి నా మద్దతు ఎల్లవేళలా



ఉంటుందని మాట్లాడడం జరిగింది సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏ వెంకటస్వామి వివి నరసింహ మాట్లాడుతూ అంగన్వాడీలు చేస్తున్న న్యాయమైన పోరాటాన్ని రాష్ట్ర ప్రభుత్వము నిర్బంధం ప్రయోగించి విచ్ఛిన్నం చేయాలని చూస్తుందని ఇలాంటి బెదిరింపులకు భయపడే ప్రసక్తి లేదని ప్రభుత్వం దిగివచ్చి చర్చలు జరిపి తక్షణమే సమస్యలు పరిష్కారం చేయాలని లేకుంటే రాబోయే భవిష్యత్తులో ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు అలాగే డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్ గారికి ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఏమేలమ్మ నాయకులు సీతమ్మ సలోమి ఫరీదా అరంజ్యోతి నర్మదా ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## అర్హులందరికీ డబుల్ బెడ్రూం ఇండ్లు : ఎమ్మెల్యే

- 120 మంది లబ్ధిదారులకు నెరవేరిన సొంతింటి కల

జడ్చర్ల : డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల పథకాన్ని ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిందని ,అలాగే అత్యంత పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేసినట్లు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తెలిపారు. జడ్చర్ల లోని చంద్ర గార్డెన్ ఫంక్షన్ హాల్ లో కావేరమ్మపేటకు చెందిన 120 మంది లబ్ధిదారులకు డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పట్టాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ లబ్ధిదారుల ఎంపికకు సంబంధించి ప్రభుత్వ అధికారుల స్క్రూటినీ అనంతరం ఎంపిక చేసినట్లు చెప్పారు. విడతల వారీగా ప్రతి ఒక్క అర్హుడికి డబల్ బెడ్ రూమ్ ఇల్లును అందజేయడమే లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. గత తొమ్మిది ఏళ్లలో అన్ని రంగాల్లో రాష్ట్రం అభివృద్ధి చెందిందన్నారు. ఎన్నికల సమయంలో అన్ని పార్టీల వారు వచ్చి ఉచిత హామీలు ఇచ్చి మోసం చేసే ప్రయత్నం చేస్తారని ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. సంక్షేమం అభివృద్ధిలో నేడు తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. ఇన్ని పథకాలు, ఇంత అభివృద్ధి చేస్తున్న ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ దోరేపల్లి లక్ష్మీ రవీందర్, కౌన్సిలర్లు, జ్యోతి కృష్ణారెడ్డి, చైతన్య చౌహన్, దేశవాళి సతీష్ కుమార్, కోట్ల ప్రశాంత్ రెడ్డి , లత, మహేష్, ముడా డైరెక్టర్లు శ్రీకాంత్ , ఇమ్ము మార్కెట్ డైరెక్టర్లు మచ్చల శీను, సీనియర్ నాయకులు, ఎండి ఇర్ఫాన్, పర్వత రెడ్డి, మాలిక్ షాకీర్, క్రిష్ణారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎరువులు విక్రయించాలి

- కలెక్టర్ వల్లూరు క్రాంతి

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రభుత్వం నిర్దేశించిన ఆదేశాల మేరకే.. ఎరువులు, పురుగు మందులను విక్రయించాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి ఎరువుల దుకాణాల యాజమాన్యాలను ఆదేశించారు . బుధ వారం జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ దగ్గరలో ఉన్న ప్రైవేట్ ఎరువుల దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు . ఈ సందర్భంగా ఆమె స్టాక్ రిజిస్టర్‌ను పరిశీలిస్తూ ఎరువుల దుకాణానికి వచ్చిన ఎరువులు, విక్రయించిన ఎరువులు, స్టాక్ నిల్వలను పరిశీలించారు. యూరియా, డీఏపీ,ఎమ్ఓపీ ,కాంప్లెక్స్ ఎరువులు, ఎన్ని బస్తాలు వచ్చాయని ? రైతులకు వేటి ఆధారంగా ఎరువులు ఇస్తారని ? దుకాణదారును వివరాలు అడిగి తెలుసుకున్నారు. దుకాణానికి వచ్చిన ఎంత స్టాకు ఉంది.. ఇంకా ఎంత రావాల్సిఉంది ..ఇప్పటి వరకు ఎంత స్టాకు అమ్మారనే



వివరాలను అడిగి తెలుసుకున్నారు. అంతేకాక గోడౌన్ లో నిల్వ ఉన్న ఎరువులు ఎంత అని అడుగగా 3000 మెట్రిక్ టన్నుల యూరియా స్టాకు ఉందని, ఇంకా 2000 టన్నుల యూరియ రావాల్సి ఉందని తెలిపారు. యూరియా, ఇఫ్కో పొటాష్, ఎరువులు ఈపాస్ ప్రకారం ఎరువులను అమ్మాలని, గోడౌన్‌లో ఉన్న ఎరువులు సరిపోయే టట్లు చూడాలని, జిల్లాలోని ఎరువుల దుకాణదా రులు, ప్రభుత్వ ఆదేశాల మేరకే ఎరువులు విక్రయిం చాలని , ఎవరైనా ఎరువులు బ్లాక్‌లో అమ్మిన ట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరి ంచారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోవింద్ నాయక్, ఏడీఏ సంగీత లక్ష్మి, ఎంఈఓ ప్రసాద్, దామోదర్ రెడ్డి తదితరులు ఉన్నారు.





## ఆలయాలను దర్శించుకున్న రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యులు



అలంపూర్ : జోగులాంబ బాల బ్రహ్మేశ్వర ఆలయాలను బుధవారం ఏఐసీసీ కార్యదర్శి రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యులు అత్త పారిజాతమ్మ, ఇతర కుటుంబ సభ్యులు దర్శించుకున్నారు. వీరికి ఆలయ అర్చకులు సాదర స్వాగతం పలికి జోగులాంబ బాల బ్రహ్మేశ్వర ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరి వెంబడి కాంగ్రెస్ మండల అధ్యక్షులు అడ్డాకులరాము, జిల్లా ఉపాధ్యక్షులు రామాచారి, పట్టణ యూత్ అధ్యక్షులు శంకర్, శాలు తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టి ఆమోదించాలి

- ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బల్గెర యేసన్న

గట్టు : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు.. గట్టు తహసీల్దార్ కార్యాలయం ఎదుట చేపట్టిన ఎమ్మా ర్పీఎస్ దీక్షలు బుధవారం నాటికి 7వ రోజుకి చేరుకున్నాయి. ఈ సందర్భంగా గట్టు మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు బల్గెర యేసన్న మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వం మాదిగలకు ఇచ్చిన హామీ మేరకు.. పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టి ఏకగ్రీవ తీర్మానం చేయా లని డిమాండ్ చేశారు. లేనిచో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాది గ సారథ్యంలో తెలంగాణ రాష్ట్రాన్ని దిగ్బంధం చేస్తూ...బీజేపీ నాయకులను రాష్ట్రంలో తిరగనివ్వమని హెచ్చరించారు. ఈ దీక్షలో ఎమ్మార్పీఎస్ జిల్లా సీని యర్ నాయకులు మిట్టదొడ్డి ఇమ్మానుయేలు, బల్గెర ముక్కెరన్న, బల్గెర మాజీ సర్పంచ్ సామేలు, ఆరగిద్దె ఏమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు తిమ్మప్ప, మాచర్ల రాజారత్నం, బాబు, యేసు, రాజు, మహేష్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు తిమ్మప్ప,జాన్,శాంతన్న, తారపురం తిమ్మప్ప, రాజు, ఏలీయ, శివన్న పాల్గొన్నారు.

## ఓటుహక్కుపై అవగాహన

మల్దకల్ : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ఓటు విలువ తెలుసుకో స్థానికులకు బాట వేసుకో అనే నినాదంతో గద్వాల్ విద్యార్థి నిరుద్యోగ జయంతి యాక్షన్ కమిటీ జేఏసీ నాయకుల ఆధ్వర్యంలో ఓటుహక్కుపై అవగాహన కల్పించారు. అనంతరం జేఏసీ చైర్మన్ గంజిపేట రాజు, కన్వీనర్లు హలీమ్ పాషా, మహేష్, తిరుమలేష్ మాట్లాడుతూ..సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో నాన్ లోకల్ వారు గద్వాల నియోజకవర్గంనకు వచ్చి యువకులను తమ వెంట తిప్పుకుంటూ యువసేవల పేరు తో భజన సేవలుగా మద్యం, విందులతో ప్రలోభాలకు గురిచేసి ప్రచార కార్యకర్తలుగా వాడుతున్నారన్నారు. యువకులు ఆలోచించి ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా స్థానిక గద్వాల నియోజక వర్గానికి చెందిన ప్రజా సమస్యల పట్ల ప్రశ్నించే గొంతులను అభివృద్ధి పరిచే వారి తరపున నిలబడాలని కోరారు. గద్వాల నియోజకవర్గానికి వలస వచ్చినవారు ఎన్నికల వేళ యువతరంపై దృష్టి పెట్టారని, గ్రామాల్లో యువకులు ఏర్పాటు చేసుకున్న యువజన సంఘాలకు క్రికెట్ కిట్లు, డబ్బు, మద్యం, విందులు ఎరజూపి భజనచేసే భజన సేనలుగా మారుస్తూ యువశక్తిని నిర్వీర్యం చేస్తున్నారన్నారు. నేటి యువత జోగుళాంబ గద్వాల జిల్లా సాధన ఉద్యమంలో గద్వాలకు మెడికల్ కళాశాల సాధన పోరాట ఉద్యమంలో గద్వాల నియోజక వర్గం ప్రజల గొప్పతనం తదితర ఉద్యమాల్లో ఈ వలసదారులు ఎక్కడున్నారని ప్రశ్నించాలని అన్నారు. గద్వాల నియోజక వర్గానికి చెందిన వారే ప్రజల సంక్షేమానికి పాటుపడి అభివృద్ధి దిశగా అడుగులు వేసే నాయకత్వానికి అండగా నిలబడాలని నిజాయితీగా స్థానికులకు ఎన్నికల్లో ఓటు వేయాలని కోరారు.స్థానికులను తీవ్రమైన హేళనలతో ఇబ్బందులకు గురిచే స్తున్నారన్నారు. ఇలా ంటి విధానాలను ఎండగ ట్టడానికి గద్వాల ప్రజలు సిద్ధంగా ఉండాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో శివ, గోపి, సురేందర్ గౌడ్, తిరుమల్, అనిల్, రాకేష్, రామకృష్ణ, నరేష్, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## గండీడ్ వాసికి.. అక్కినేనినాగేశ్వరరావు విశిష్ట పురస్కారం

గండీడ్ : ఆర్.కె కళాసంస్కృతిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అక్కినేని నాగేశ్వరరావు శత జయంతి వేడుకల్లో పాల్గొన్న మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండల కొండాపూర్ గ్రామానికి చెందిన రమేష్ తేజకు డాక్టర్ అక్కినేని నాగేశ్వరరావు విశిష్ట పురస్కారం అందుకున్నారు. కొన్ని రోజుల నుంచి కళాబృందంలో ప్రోగ్రాం చేస్తూ మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. ప్రస్తుతానికి మహబూబ్నగర్ జిల్లా ఇంచార్జ్, సోషల్ వర్కర్ గా పనిచేస్తున్నాడు. రాయిని రమేష్‌కు అక్కినేనినాగేశ్వరరావు విశిష్ట పురస్కారం దక్కినందుకు మండల నాయకులు, కొండాపురం గ్రామ ప్రజలు రమేష్ కు మరెన్నో అవార్డులు రావాలని కోరుకున్నారు.



## రెండో విడత గొర్రెల పంపిణీ



మరికల్ : మండలంలోని ఎగ్లాస్పూర్ గ్రామంలో మక్తల్ నియోజకవర్గ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, గొర్రెల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ సంక్షేమ పథ కాల అమల్లో తెలంగాణ దేశంలోనే ఆదర్శంగా నిలు స్తుం దని అన్నారు. 12 యూనిట్ల గొర్రెల పంపిణీ చే శారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పద్మ చింతలయ్య, గొర్రెల సంఘం ప్రెసిడెంట్ మాదాసి కురువ బండారి మల్లేష్, అనంతరావు, చిన్న నరసింహులు, మల్లేష్ ,నరేందర్, బాబు,గొర్రెల సంగం కార్యవర్గ సభ్యులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రాజ వర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగులకు ఆర్థికసాయం : ఎమ్మెల్యే



నారాయణపేటటౌన్ : తెలంగాణ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి పాటుపడుతుందని నారాయణపేట ఎమ్మెల్యే ఎస్. రాజేందర్ రెడ్డి అన్నారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహిళా శిశు వికలాంగుల సీనియర్ సిటిజన్ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వికలాంగుల ఆర్థిక పునరావాస పథకం కింద మంజూరైన రూ.2,50,000 చెక్కులను ఐదు మంది వికలాంగులకు ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వికలాంగులకు 100శాతం సబ్సిడీతో ఆర్థిక సహాయం అందించడం వల్ల వారు జీవనోపాధి పొందుతూ చిన్నచిన్న వ్యాపారాలు చేసుకుంటారని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను ఆదుకుంటూ ముందుకు పోతున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి వేణు గోపాల్, సీడీపీఓలు తదితరులు పాల్గొన్నారు.

# విధిగా వైద్య పరీక్షలు నిర్వహించాలి : కలెక్టర్

- ఆకస్మికంగా పీహెచ్‌సీని తనిఖీ చేసిన కలెక్టర్

మాగనూర్ : గర్భిణులకు ఏఎంసీ చెకప్ ప్రతి నెల నిర్వహించాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. బుధవారం మాగనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సబ్ స్టేషన్‌ల వారీగా డాక్టర్‌లతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ( అవుట్ పేషంట్) లకే పరీక్షలు నిర్వహిం చకుండా ఆసుపత్రికి వచ్చే గర్భిణులకు కూడా వైద్య పరీక్షలు నిర్వహి ంచాలన్నారు. వారానికి ఒక్క రోజు తప్పని సరిగా వైద్యులు క్షేత్రస్థాయిలో వెళ్లి వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. మొదటి నెల ఏఎంసీ చెకప్ కు వచ్చే గర్భిణుల వివరాలను కేసీఆర్ కిట్ యాప్‌లో నమోదు చేయాలన్నారు. అలాగే అట్టి వివ రాలను డాక్టర్ యాప్‌లో నమోదు అయ్యాయా లేదా పరిశీలి ంచా లన్నారు. ప్రతి నెల 102 వాహనంలో గర్భి ణులు, బాలింతలకు వైద్య పరీక్షలకి ప్రాథమిక ఆసుపత్రికి తీసుకెళ్లాలని సూచించారు. గర్భిణుల వివరాలు రిజిస్ట్రార్ అయిన వారు తప్పని సరిగా ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రతి నెల చెకప్ చేయిం చాలని, ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రులలో అయ్యేటట్లు తగు చర్యలు చేపట్టా లన్నారు. గర్భిణులు, బాలింతలకు ఐరన్, హెచ్‌బీ, వైద్యపరీక్షలు నిర్వహి ంచి ప్రసవ సమయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. ఏని మియ కేసులను గుర్తించి ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. బర్త్ ప్లాన్ ప్రకారం ప్రసవాలు చేయాలన్నారు. ప్రసవ అంతరం వారిని పరిశీలిస్తూ ఉండాలన్నారు. ఇప్పటి వరకు ప్రసవాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రసవాలకు కమ్యూ నిటీ ఆసుపత్రి లేదా జిల్లా ఆసుపత్రికి తీసుకెళ్లాలని సూచించారు. ఎంఎల్ హెచ్ పీలు గర్భిణులు, బాలింతల పై ప్రత్యేక దృష్టి సారించా లన్నారు.. ఆర్ బీఎస్‌కే టీం వారు హైస్కూల్, ప్రాథమిక పాఠశాలలు , అంగన్వాడీ కేంద్రాలకు, గ్రామ స్తులకు ప్రత్యేక వైద్య పరీక్షలు చేస్తారని, వారితో కలిసి వారు సూచించిన విధంగా వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు. 30 సంవత్సరాలు దాటిన వారికి ఎన్‌సీడీ పరీక్షలు ప్రాథమిక వైద్య కేంద్రాలలో, సబ్ స్టేషన్ లలో నిర్వహించాలన్నారు. ఎం ఎల్ హెచ్ పీ వెళ్లలేని పరిస్థితులలో ఏఎన్ఎంలు వెళ్లి చేయాలన్నారు. ఎం.ఎల్.హెచ్.పీ వైద్యులు ప్రతి బుధ వారం అంగన్వాడీ కేంద్రాలలో నిర్వహించే సమావేశాలకు వెళ్లాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాలలో ఇచ్చే పౌష్టిక ఆహారంపై గర్భిణులు, బాలింతలకు వివరించాలన్నారు. సీజనల్ రోగాల బారిన పడకుండా గ్రామాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలని పంచాయతీ సెక్రటరీలకు సూచించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ మాయాంక్ మిట్టల్, డాక్టర్ శైలజ, డాక్టర్ సౌభాగ్య లక్ష్మిబిక్షపతి, డాక్టర్లు, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.





**చెక్ పోస్టును ఏర్పాటు చేయాలి : కలెక్టర్**

కృష్ణ : తెలంగాణ రాష్ట్రంలో అతి త్వరలో జరగబోయే శాసనసభ ఎన్నికల సందర్భంగా సరిహద్దు అంతర్ జిల్లా చెక్పోస్టను ఏర్పాటు చేయాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. బుధవారం మండలంలోని రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్టును ఎస్పీ ఎన్ వెంకటేశ్వర్లుతో కలిసి రాబోయే శాసనసభ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ముందస్తుగా సరిహద్దు రాష్ట్రాల అంతర్ జిల్లా చెక్ పోస్ట్ లను ఎక్సైజ్ అధికారులతో పరిశీలించారు. పోలీస్, ఆర్టీవో, ఎక్సైజ్ అధికారులతో కలిసి చెక్ పోస్ట్ ల బలోపేతానికి అవసరమయ్యే మౌలిక సదుపాయాలను సిద్ధం చేయాలన్నారు. తెలంగాణ కర్ణాటక మధ్యలో ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్ట్ కై స్థలాన్ని పరిశీలించారు. ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్ట్ లో పోలీస్, ఎక్సైజ్ మరియు వ్యవసాయ మార్కెట్ యార్డ్, ఆర్టీవో అధికారులు ఉంటారని, ఓ కంటైనర్ ను ఏర్పాటు చేసి అక్కడే ఉండేటట్లు చూడాలన్నారు. జిల్లాలోని సరిహద్దు ప్రాంతాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఎన్నికల సమయంలో మద్యం, నగదు సరఫరా నియంత్రణ కొరకు చేపట్టాల్సిన చర్యల పై పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మయంక్ మిత్తల్, ఆర్టీవో వీర స్వామి, ఎక్సైజ్ అధికారులు కవిత రెడ్డి, రాజ్య లక్ష్మి, సీఐ రంలాల్, శ్రీకాంత్ రెడ్డి, తహసీల్దార్ దయాకర్ రెడ్డి, ఎస్సై విజయ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి

- ఎస్పీ ఎన్ వెంకటేశ్వర్లు



క్రిష్ణ : రాబోయే శాసనసభ ఎన్నికల సందర్భంగా సమస్యాత్మక గ్రామాలపై దృష్టి పెడతామని ఎస్పీ ఎన్ వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం మండలంలోని సమస్యాతక గ్రామాలైన గుడెబల్లూర్, ముడుమాల్ గ్రామాలను ఎస్పీ సందర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో అతి త్వరలో జరగబోయే శాసనసభ ఎన్నికల సందర్భంగా ఆ గ్రామాల పోలింగ్ బూత్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలింగ్ బూత్ల దగ్గర టాయిలెట్స్, ప్రహరీ గోడ, కరెంట్, వాటర్ తదితర వాటిని ముందస్తు అవసరాలను లేని చోట ఏర్పాటు చేసుకోవాలని గ్రామాధికారులకు సూచించారు. రాబోయే శాసనసభ ఎన్నికల సందర్భంగా ఇప్పటి నుండే సమస్యాత్మక గ్రామాల పై ప్రత్యేక దృష్టి సాధించడం జరిగిందని, ఎవరైనా చట్ట విరుద్ధంగా ప్రవర్తించిన, గొడవలు సృష్టించాలని చూసిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. గ్రామంలోని ప్రజలంతా ఎలాంటి గొడవలు లేకుండా ప్రశాంతంగా ఉన్నప్పుడే గ్రామము, జిల్లా అభివృద్ధి చెందుతుందని, ప్రజలంతా వర్గ బేధాలు లేకుండా శాంతి యుతంగా కలిసి మెలిసి సామరస్యంగా ఉండాలని అన్నారు. ప్రజలంతా ఎన్నికల సమయంలో పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. మక్తల్ సీఐ రామ్ లాల్, ఎస్బిసిఐ శ్రీకాంత్ రెడ్డి, ఎస్సై విజయ్ భాస్కర్, గ్రామ పెద్దలు, గ్రామస్తులు బూడిద వెంకటయ్య అధికారులు పాల్గొన్నారు.

## శాంతియుతంగా పండుగలు జరుపుకోవాలి : సీఐ



ఊట్కూర్ : గణేష్ నిమజ్జనం, మిలాద్ ఉన్ నబీ పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలని మక్తల్ సీఐ రామ్ లాల్ అన్నారు. గణేష్ నిమజ్జనం సందర్భంగా బుధవారం మండల కేంద్రమైన ఊట్కూరులో శాంతి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఇతరులకు ఇబ్బంది కలిగించకుండా భక్తిశ్రద్ధలతో పండుగలను జరుపుకోవాలన్నారు. పండగలు ఉండడంతో పోలీసులందరూ పర్యవేక్షిస్తారన్నారు. ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని సూచించారు. దారి పొడవున విద్యుత్ తో పాటు ఇతర ఎలాంటి అర్థం కాలు కలగకుండా అధికారులందరూ పనిచేయాలని సూచించారు. ఎవరికి ఇబ్బందులు కలిగించకుండా నిమజ్జనం జరుపుకోవాలని, పోలీసుల ఆధ్వర్యంలో భద్రత ఏర్పాట్లు ఉంటాయన్నారు. చెరువు దగ్గర ప్రమాదాలు జరగకుండా చూడాలని, విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరగా అధికారులు ఇలాంటి ఇబ్బంది కలగకుండా ఏర్పాటు చేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్ కుమార్ సర్పంచ్ సూర్యప్రకాష్ రెడ్డి , ఎస్ఐ గోకరి , విద్యుత్ శాఖ ఏఈ నాగరాజ్ , రాఘవేంద్ర రెడ్డి, ఉపసర్పంచ్ హిబాద్ తుల్ రహిమాన్ మాజీ సర్పంచ్ భాస్కర్ సమీ జమీర్ అలీ నాసిర్ ఖాన్ కుర్షిత్ సాబ్ వివిధ మండపాల అధ్యక్షులు, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## తడి,పొడి చెత్తను బండిలోనే వేయాలి

- సర్పంచ్ సూర్యప్రకాశ్ రెడ్డి



ఊట్కూర్ : ప్రజలు తడి చెత్త , పొడి చెత్త వేరు వేరు చేసి చెత్త బండిలోనే వెయ్యాలని ఊట్కూర్ సర్పంచ్ సూర్యప్రకాశ్ రెడ్డి గ్రామపంచాయతీ కార్యదర్శి సుమ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో స్వచ్ఛతా హీ సేవా పక్షో త్సవాలు కార్యక్రమంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్లపై ఉన్న చెత్త, చెదారని శుభ్రం చేశారు. గ్రామంలో జెడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాల నుంచి ర్యాలీ నిర్వహించారు . రంగోలి ముగ్గులు వేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతి ఒక్కరూ మరుగు దొడ్లు నిర్మించుకొని వినియోగించుకోవాలని సూచించారు. ప్రతి ఇం టి దగ్గర మొక్కలు నాటాలని అవగాహన కల్పించారు. స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించి శ్రమ దానం కార్యక్రమం అవగాహన కల్పించారు. అలాగే సేంద్రియ ఎరువులు తయారీపై ప్రజలకు ఎంపీడీవో రమేష్ కుమార్ తదితరులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సూర్యప్రకాశ్ రెడ్డి, ఉప సర్పంచ్ హిబాద్ తు ల్ రహిమాన్ ఎం పీఓ. ఈసీ టెక్నికల్ అసిస్టెంట్, వార్డ్ మెంబర్స్, గ్రామపంచాయతీ సిబ్బంది, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

## సెల్ టవర్ ఎక్కి యువకుడి హంగామా



ఊట్కూర్ : కుటుంబ కలహాలతో సెల్ టవర్ ఎక్కి యువకుడు దాదాపు గంట పాటు హంగామా చేసిన సంఘటన మండలంలోని మల్లేపల్లి గ్రామ గేట్ దగ్గర బుధవారం చోటుచేసుకుంది. స్థానికులు పోలీసుల కథనం మేరకు వివరాలు ఈ విధంగా ఉన్నాయి.. మండలంలోని మల్లెపల్లి గ్రామానికి చెందిన నర్సింలు తాగడానికి అలవాటు పడి కుటుంబ సభ్యులు, భార్యతో గొడవ పడ డంతో గ్రామస్తులు అనేకసార్లు సర్ది చెప్పారు. ఎప్పటిలాగే బుధవారం కుటుంబ సభ్యులకు గొడవపడి ఆత్మ హత్య చేసుకుంటానని గ్రామ గేట్ వద్ద ఉన్న బీఎస్ఎన్ఎల్ సెల్ టవర్ ఎక్కా డు అక్కడ ఉన్న వాళ్ల దారి పొడువున వెళ్లే వాళ్ళు సైతం నచ్చచెప్పిన విన కుండా దూకుతానని బెదిరించడంతో విషయం చేసుకున్న భార్య కుటుంబ సభ్యులు గ్రామస్తులు వచ్చి నచ్చచెప్పి కిందికి దిగ మని వేడుకున్నారు.. అయినా వినకుండా నేను చనిపో తాన్నా నీవు పిల్లలు జాగ్రత్త పిల్లలను బాగా చూసుకో అని చెప్పడంతో అక్కడ ఉన్నవారు చెప్పడంతో పోలీసు వచ్చి మీ కుటుంబ సమస్యలు పరిష్కారం చేస్తాం కిందికి రమ్మని నచ్చ చెప్పారు. అనంతరం యువకుడు కిందికి దిగడంతో ఊపిరి పీల్చుకున్నారు . అనంతరం పోలీసు అతనిని పోలీస్ స్టేషన్ కి తీసుకువెళ్లి కౌన్సెలింగ్ ఇచ్చి పంపించినట్లు సమాచారం.

# అంగన్‌వాడీల కలెక్టరేట్ ముట్టడి



నారాయణపేట టౌన్ : అంగన్వాడీలు తమ సమస్యలను పరిష్కరి ంచడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని అంగన్వాడీల సమస్యలు పరిష్కారం చేయకపోవడంతో నిరసిస్తూ తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూ నియన్ (సీఐటీయూ) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం కేంద్రంలో మునిసిపల్ పార్కు నుంచి అంగన్వాడీలు ర్యాలీగా కలెక్టరేట్‌కు బయలుదేరారు. మధ్యలోనే పోలీసులు బారికెడ్లను పెట్టి అడ్డుకునే ప్రయత్నం చేయగా పోలీ సులను బారికెడ్లను నెట్టుకొని కలెక్టరేట్ గేట్ దగ్గరకు చేరుకొని ధర్నా నిర్వహి ంచారు. గత పది రోజుల నుంచి అంగ న్వాడీలు సమ్మె చేస్తుండగా ప్రభుత్వం స్పందించక పోవడం ఏంటని భీష్మంచి కూర్చున్నారు. అంగన్వా డీలను పర్మినెంట్ చేయాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలని డిమా ండ్ చేశారు. తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ హెల్పర్లు జిల్లా గౌరవ అధ్యక్షులు జి. వెంకట్రామ రెడ్డి ,జిల్లా అధ్యక్షులు శశికళ మాట్లా డుతూ రాజ్యాంగబద్ధంగా అంగన్వాడీలు సమ్మెలో ఉండ గా అధికారులు అంగన్వాడి కేంద్రాలపై రాళ్లతో దాడులు చేస్తున్నారని, అంగన్వాడీ కేంద్రాల తాళాలను పగలగొడుతున్న అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీల బతుకు కోసం పోరాటం చేస్తే ప్రభుత్వం మాత్రం చావు ఖర్చులకు సర్క్యులర్ జారీ చేయడం తగదని అన్నారు. అంగన్వాడీలు కలెక్టరేట్ గేట్లు తోసుకొని ముందుకు వెళ్లే ప్రయత్నం చేశారు. పోలీసులు గట్టిగా అడ్డుకోవడంతో ఆగిపోయారు. అంగన్వాడీ గజ్జలు గల్లు మనే.. కేసీఆర్ గుండెలు జల్లుమనే అనే నినాదంతో అంగన్వాడీలు పెద్ద ఎత్తున నినదించారు. అనంతరం వివిధ డిమాండ్లతో వినతిపత్రం రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ అశోక్ కు సమర్పించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్య దర్శి బాల్ రామ్ ,జిల్లా ఉపాధ్యక్షులు పుంజ నూరు ఆంజనేయులు, తెలంగాణ వ్యవసాయం సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్, తెలంగాణ రైతు సం ఘం జిల్లా అధ్యక్షులు అశోక్, సీఐటీయూ జిల్లా నాయకులు గోవిందరాజు, జోషి, తెలంగాణ అంగన్ వాడీ టీచర్లు, హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి మంజుల, నాయకులు రమాదేవి, శారదా, రాధ, వసంత బాయి, వరలక్ష్మి లక్ష్మీదేవి భారతి, రాణిలతో పాటూ 1000 మంది అంగన్వాడీలు పాల్గొన్నారు.

## ఎస్పీ కార్యాలయ ఆవరణలోని వినాయక విగ్రహం వద్ద అన్నదానం



నారాయణపేట టౌన్ : జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు పూజా కార్యక్రమం నిర్వహించి అనంతరం విగ్రహం వద్ద పోలీసులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లా డుతూ ప్రజలంతా వినాయక చవితి ఉత్సవా లను సంతోషంగా జరుపుకోవాలని, అందరూ సుఖ సంతోషలతో ఉండాలని ప్రజలకు, పోలీసులకు అం తా మంచి జరగాలని దేవుని ప్రార్థించినట్లు ఎస్పీ తెలి పారు. వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా నారాయణపేట జిల్లా పరిధిలో మొత్తం 1486 గణేష్ విగ్రహాలను ప్రతిష్ఠించడం జరిగిందని, వాటికి జియో ట్యాగ్ చేయడం జరుగుతుందని, ఎక్కడ ఎలాంటి సమస్య ఉన్న వెంటనే పోలీసులు తెలుసు కొని సమస్యను పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. వినాయక మండపాల వద్ద వాలంటీర్లు తప్పకుండా ఉండాలని ,

పోలీసు వారు తనిఖీకి వచ్చి న సమయంలో వారికి సహకరించాలని, జిల్లా పరి ధిలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగు తుందని, సోషల్ మీడియా పై పూర్తిస్థాయి నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎవరైనా ఇతర మత స్తులను కించపరిచే విధంగా పోస్టులు చేస్తే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరు గుతుందని హెచ్చరించారు. జిల్లాలో ఎక్కడ ఎలా ంటి సమస్యలున్న వెంటనే సంబంధిత పోలీసులకు లేదా డయల్100 కు, పోలీస్ కంట్రోల్ రూమ్ కు ఈ నంబర్ కు 8712670399 సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు కే. సత్యనారాయణ, వెంకటేశ్వరరావు, ఎస్బిఐ సీఐ శ్రీకాంత్ రెడ్డి, ఆర్ఐ శేఖర్ బాబు, ఎస్సై లలిత,ఆర్మ్డ్ రిజర్వ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ వాగ్దానాలను నమ్మి మోసపోవద్దు

- బీఎస్పీ నారాయణ పేట నియోజకవర్గ ఇంచార్జ్ బొదిగెలి శ్రీనివాస్



ధన్వాడ : కాంగ్రెస్ పార్టీ వాగ్దానాలను నమ్మి బహుజన వర్గాల ప్రజలు మోసపోవద్దని బీఎస్పీ నారాయణ పేట నియోజకవర్గ ఇంచార్జ్ బొదిగెలి శ్రీనివాస్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రాన్ని నలబై యేండ్లు పాలించిన కాంగ్రెస్ పార్టీ ఒక బీసీ అభ్యర్థిని ఎందుకు ముఖ్యమంత్రిని చేయలేదో సమాధానం చెప్పాలన్నారు. ఆధిపత్య వర్గాలకు అధికారం ఇచ్చి బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనా రిటీ వర్గాల ప్రజలను పథకాల పేరుతో మోసం చేస్తున్నారని మండి పడ్డారు. ఎన్ని రోజులు పథకాల పేరుతో మోసం చేస్తారని ప్రశ్నించారు?.బహుజన వర్గాల ప్రజ లు పథకాలకు లబ్ధిదారులుగా కాకుండా అధికారంలో, సంపదలో హక్కుదారులుగా ఉండా లన్నారు. ఇది బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు చేయగలవా? అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. బహుజనుల బ్రతుకులు మారాలంటే రాజ్యాధికారం రా వాలని , అది బీఎస్పీ తోనే సాధ్యమన్నారు. రా బోయే అసెంబ్లీ ఎన్నికల్లో దొరల గడీలను కూల్చి బహు జన రాజ్య స్థాపన చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు చం ద్రయ్య, మండల అధ్యక్షుడు రవి యాదవ్, మైనారిటీ కన్వీనర్ సయ్యద్ మహమూద్, బీఎస్పీ నాయకులు శ్రీకాంత్ ముదిరాజ్, బాల్పప్ప తదితరులు పాల్గొన్నారు.

## గణనాధులను దర్శించుకున్న ఎమ్మెల్యే



కోస్గి : మున్సిపల్ కేంద్రంలోని అన్ని వార్డులలో వెలసిన గణనాధులను కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి బుధవారం దర్శించుకున్నారు. మున్నూరు వీధి, బాహర్ పెట్, కర్ణకోట ఆంజనేయస్వామి దేవాలయం, వినాయక్ నగర్, హరిజనవాడ, బీసీ కాలనీ, తెలుగు వీధి తో పాటు పలు కాలనీలలో వెలసిన గణపతుల దగ్గర ప్రత్యేక పూజలను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొడంగల్ నియోజకవర్గ ప్రజలు,కోస్గి మున్సిపల్ పరిధిలోని ప్రజలంతా అన్ని విఘ్నాలు తొలిగి సుఖసంతోషాలతో జీవించాలని ప్రత్యేక పూజలు చేపట్టామని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రామకృష్ణ, మున్సిపల్ చైర్మన్ మేకల శిరీష రాజేష్, వైస్ చైర్మన్ కోడిగంటి అన్నపూర్ణ హరి, మున్సిపల్ అధ్యక్షులు మేకల రాజేష్, పిఎసిఎస్ చైర్మన్ భీమిరెడ్డి, వైస్ చైర్మన్ వేణుగోపాల్, కౌన్సిలర్లు బాలేష్ మాస్టర్, శ్రీనివాస్, బాలరాజ్, వెంకట్ నర్సింహులు, హనుమంతు తదితరులు ఉన్నారు.

## గ్రామపంచాయతీ పనులను పరిశీలన



ఊట్కూర్ : మండలంలోని తిప్రస్ పల్లి గ్రామంలో జరుగుతున్న నూతన గ్రామపంచాయతీ భవనం నిర్మాణం పనులను బుధవారం ఎంపీడీవో రమేష్ కుమార్ పరిశీలించారు. పనుల్లో నాణ్యత పాటించాలని సూచించారు ప్రభుత్వ నిబంధనలు ప్రకారం పనులను పూర్తి చేయాలన్నారు

## విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

నారాయణపేటటౌన్ : అంబేద్కర్ విదేశీ విద్యానిధి ద్వారా దళిత విద్యార్థులు ఉన్నత చదువులు చదవచ్చని ఎస్సీ కులాల అభివృద్ధి శాఖ జిల్లా అధికారి కన్యాకుమారి తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రం లోని చిట్టెం నర్సిరెడ్డి ప్రభుత్వ మెమోరియల్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు అంబేద్కర్ విదేశీ విద్యా నిధిపై వివరాలు తెలిపారు. ఈ నెల 30వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ అవకాశాన్ని ప్రతి దళిత విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## యువత దేశభక్తిని పెంపొందించుకోవాలి

- సీపీఐ(ఎంఎల్ )ప్రజా పంథా పార్టీ

నారాయణపేటటౌన్ : దేశంలో రాష్ట్రంలో యువకులు దేశభక్తిని పెంపొందించుకోవాలని సీపీఐ (ఎంఎల్) ప్రజా పంథా పార్టీ జిల్లా కార్యదర్శి బీ. రాము, పీ వై ఎల్ రాష్ట్ర అధ్యక్షులు కాశీనాథ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని భగత్ సింగ్ భవన్‌లో ప్రగతిశీల యువజన సంఘం (పీ వై ఎల్) నారాయణపేట డివిజన్ మహాసభల సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో యువకులు చెడు వ్యసనాలకు బానిసై కులమత రాజకీయాలకు అలవాటు పడి అసలు దేశభక్తిని మర్చిపోతున్నారని అన్నారు. దేశభక్తి అంటే మనిషిని మనిషిగా చూడటం, భిన్నత్వంలో ఏకత్వం, సాటి మనిషికి సహాయపడటం, ఇవి కాకుండా యువకులను కుల మత రాజకీయాలతో రెచ్చగొట్టి ఇవే అసలు దేశభక్తి అనేటట్టుగా యువకులను బిజెపి ప్రభుత్వం నేటి పాలకులు తయారు చేస్తుందని అన్నారు. నాడు దేశ స్వతంత్రం కోసం ప్రాణాలు అర్పించిన భగత్ సింగ్ చంద్రశేఖర్ ఆజాద్ రాజ్ గురు సుఖదేవ్ లాంటి వారి ఆశయాలను నేటి యువకులు కొనసాగించాలని పిలుపునిచ్చారు. కులం, మతం పేరుతో మద్యానికి బానిసై, డ్రగ్స్ కు అలవాటు పడి మనిషిని మనిషిగా చూడడమే మానేసిన ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో యువకులు భగత్, సింగ్ చంద్రశేఖర్ ఆజాద్, రాజ్ గురు లాంటి వారి ఆశయాలతో ముందుకు నడిచి పోరాడాలని పిలుపునిచ్చారు. అనంతరం నారాయణపేట డివిజన్ పీ వై ఎల్ నూతన కమిటీ ఎన్నుకున్నారు.అధ్యక్షులు జె.రాము, ప్రధాన కార్యదర్శి అంబటి అంజి, ఉపాధ్యక్షులు బోయ రవి,సహాయ కార్యదర్శి జి.శ్రీకాంత్, సాయి, కోశాధికారి మధు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 16 మంది తో కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ప్రగతిశీల యువజన సంఘం (పై వై ఎల్)రాష్ట్ర అధ్యక్షులు కాశీనాథ్ . ప్రమాణ స్వీకారం చేయించారు.

